www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 28 డిసెంబర్ 2022
5
వైఎస్ఆర్



అర్హులందరికీ పథకాల లబ్ధే లక్ష్యం : జెసి

ప్రజాశక్తి - కడప అర్బన్

అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జాయింట్ కలెక్టర్ సి.ఎం.సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. మంగళవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి అర్హులై ఉండి పలు కారణాలతో సంక్షేమ పథకాల లబ్ధి పొందలేకపోయిన వారి బ్యాంకు ఖాతాల్లో నేరుగా నగదు జమ చేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విసి ద్వారా బటన్ నొక్కి ప్రారంభించారు. కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ విసి హాలు నుంచి జెసితోపాటు రాష్ట్ర షీప్ అండ్ గోట్ కార్పొరేషన్ చైర్మన్ నాగార్జున రెడ్డి, రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ సి.విజయ్ ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర ఉద్యాన శాఖ సలహాదారు పి. శివ ప్రసాద్ రెడ్డి హాజరయ్యారు. ముఖ్యమంత్రి విసి ముగిసిన అనంతరం 11,675 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం విడుదల చేసిన 17,58,47,450 లక్ష సంబంధించిన మెగా చెక్కును ముఖ్య అతిథులతో కలిసి అందజేశారు. అనంతరం జెసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు జిల్లాలో సంతృప్త స్థాయిలో అమలవుతున్నాయన్నారు. ప్రభుత్వ లక్ష్య సాధన దిశగా అన్ని సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేయడంలో ఎలాంటి అవరోధాలు లేకుండా పారదర్శకంగా వర్గాలు చేయడం ద్వారా అర్హులై ఉండి పలు కారణాలతో సంక్షేమ పథకాల లబ్ధి పొందలేకపోయిన వారికి ప్రభుత్వం ద్వారా లబ్ధి చేకూరడం సంతోషంగా ఉందన్నారు.

నెట్ లేకుండా ట్యాబ్‌లో పరీక్షలు ఎలా రాస్తారు?

ప్రజాశక్తి - కడప అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని ఒక ప్రయోగశాలగా మార్చి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ రోజుకు ఒక జీవోతో, పూటకొక మార్పుతో గందరగోళ పరిస్థితులను సృష్టిస్తుందని, ఇంటర్నెట్ లేకుండా ట్యాబ్‌లో పరీక్షలు ఎలా రాస్తారని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. మంగళవారం యుటిఎఫ్ భవన్ లో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి రెండవ తేదీ నుంచి 8వ తేదీ వరకు జరగబోయే ఎఫ్ఎ-1 పరీక్షలను ఎనిమిదవ తరగతి విద్యార్థులు ట్యాబ్‌లలో రాయాలని చెప్పడం విద్యార్థులను గందరగోళానికి గురి చేసే విధంగా ఉందని తెలిపారు. పాఠశాలలో నెట్ లేకుండా, ట్యాబ్‌లో సిమ్‌లు లేకుండా పరీక్షలు ఎలా రాస్తారో ప్రభుత్వం ఆలోచించాలని పేర్కొన్నారు. చాలామంది విద్యార్థులకు ట్యాబులు చేరలేదని, ఇలాంటి పరిస్థితుల్లో ఎలా పరీక్షలు రాస్తారో ప్రభుత్వం ఆలోచించాలని చెప్పారు. ట్యాబ్‌లపై ఏమాత్రం అవగాహన లేని విద్యార్థులు డిస్క్రిప్టివ్ విధానంలో పరీక్షలు రాయడం కత్తి మీద సాము లాంటిదని తెలిపారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ గతంలో ఎఫ్ఎ-1 పరీక్షలను ఓఎంఆర్ ఆన్సర్ షీట్ల ద్వారా రాయించి, ఎఫ్ఎ2 పరీక్షలను బోర్డుపైన రాసి నిర్వహించారని ప్రస్తుతం ట్యాబుల ద్వారా పరీక్షలు రాయమనడం చాలా విచారం అని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం వంద శాతం విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేసి, అన్ని పాఠశాలలకు నెట్ సౌకర్యం కల్పించి, విద్యార్థులకు కంటెంట్ పై అవగాహన కలిగిన తర్వాత మాత్రమే ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. అంతవరకూ పాత పద్ధతిలోని పరీక్షలు నిర్వహించే విధంగా ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా కోశాధికారి నరసింహారావు, జిల్లా కార్యదర్శి దావుద్దీన్, నాయకులు కరీముల్లా, జి. వెంకట సుబ్బయ్య, సుజిత్ కుమార్ పాల్గొన్నారు.

వేంపల్లి-చాగలమర్రి

జాతీయ రహదారికి సర్వే

డిపిఆర్ రూపకల్పనపై కన్సల్టెన్సీ అధ్యయనం

జనవరిలో టెండర్ల నిర్వహణకు ఏర్పాట్లు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

రాయచోటి-వేంపల్లి-చాగలమర్రి ఎన్‌హెచ్-440 పరిధిలో 138 కిలోమీటర్ల రహదారి పనుల కసరత్తు ఊపందుకుంది. ఉమ్మడి కడప జిల్లాలో మొదటి ప్యాకేజీ కింద సుమారు 54 కి.మీటర్ల రాయచోటి-వేంపల్లి రహదారి పనులను రూ.250 కోట్ల విలువ కలిగిన కాంట్రాక్టు పనుల్ని ఎన్‌సిసి కాంట్రాక్టు సంస్థ దక్కించుకున్న సంగతి తెలిసిందే. మొదటి విడత కింద రాయచోటి నుంచి వేంపల్లి మండ లంలోని వీరన్నగట్టుపల్లి వరకు చేపట్టిన సంగతి తెలిసిందే. అక్టోబర్ కింద నుంచి నేటి వరకు 10 శాతం మేర పనులు పూర్తి చేసింది. కేంద్ర జాతీయ రహదారుల సంస్థ రెండవ విడత ప్యాకేజీ-2 కింద 84 కి.మీ వేంపల్లి నుంచి చాగలమర్రి వరకు పనుల సర్వే నిమిత్తం ఓ ప్రయివేటు కన్సల్టెన్సీకి బాధ్యతలు అప్పగించింది. కన్సల్టెన్సీ సంస్థ సర్వే నివేదిక అందిన వెంటనే భూసేకరణ, ఎలక్ట్రిఫికేషన్ మొదలగు సదుపాయాలతో కూడిన రహదారి పనులకు సంబంధించిన టెండర్లు పిలవనుంది. 2023 జనవరి నెలాఖరు నాటికి కేంద్ర జాతీయ రహదారుల సంస్థ టెండర్ల నిర్వహణ కసరత్తు పూర్తిచేసినట్లు తెలుస్తోంది. టెండర్ల నిర్వహణ అనంతరం కేంద్రప్రభుత్వ నిబంధనల మేరకు టెండరు దక్కించుకున్న సంస్థ అగ్రిమెంట్ కుదుర్చుకోవాల్సి ఉంది. అనంతరం రెండు నుంచి రెండున్నరేళ్ల వ్యవధిలోపు ఎన్‌హెచ్ 440 జాతీయ రహదారి పనుల్ని పూర్తి చేయాల్సి ఉన్నట్లు తెలుస్తోంది.

నవరత్నాలు రాలిపోతున్నాయి

పెన్షన్లు, రేషన్‌కార్డుల తొలగింపునకు రంగం సిద్ధం

సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్

కార్పొరేషన్ ఎదుట సిపిఎం నిరసన

ప్రజాశక్తి - కడప అర్బన్

నిరసన కార్యక్రమంలో సిపిఎం నాయకులు, పెన్షన్ బాధితులు

అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలు ఒక్కొక్కటిగా రాలిపోతున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ పేర్కొన్నారు. తొలగించిన రేషన్‌కార్డులు, పింఛన్లు పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) నగర కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈసందర్భంగా ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ 2019 ఎన్నికల ముందు వైసిపి అధ్యక్షులు, ప్రస్తుత సిఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేస్తూ 'నేను అధికారంలోకొస్తే రాష్ట్రంలోని వృద్ధులందరికీ, ఒంటరి మహిళలకు, వికలాంగులకు రూ.5 వేలు పింఛన్ ఇస్తానని, ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు, 12 రకాల నిత్యావసర వస్తువులతో అందిస్తాను' అని హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చిన మూడేళ్లకే పింఛన్లు, రేషన్ కార్డులను తొలగించేందుకు రంగం సిద్ధం చేశారని వాపోయారు. ఐదు లక్షల పింఛన్లు, 15 లక్షల రేషన్ కార్డులు తొలగించేందుకు జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వం నుంచి ఒత్తిడి చేస్తున్నారని పేర్కొన్నారు. అద్దె పన్ను స్థానంలో ఆస్తి పన్ను తెచ్చి పన్ను మూడు ఇంతలు పెంచారని, ఉచిత కరెంటు గాలికి వదిలేసి స్మార్ట్ మీటర్లు పెడుతున్నారని తెలిపారు. మంచినీటి కొళాయిలకు మీటర్లు బిగించి నీటి పన్ను పెంచుతున్నారని, యూజర్ ఛార్జీల పేరుతో 'ప్రతి ప్రజా సేవా కార్యక్రమానికి డబ్బు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ప్రజా ప్రభుత్వమా? ప్రజలను భక్షించే ప్రభుత్వమా? అని వారు నిలదీశారు. వైసిపి ప్రభుత్వం బూటకపు వాగ్దానాలు ఒక్కొక్కటి ప్రజలకు తేటతెల్లమవుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో వైసిపి ప్రజాప్రతినిధులు భూకబ్జాలు పెరిగిపోతున్నాయని, బాధితులైన నిస్సహాయులైన ప్రజల గోడు వినే వారే లేరని వారు విమర్శించారు. కేంద్రంలో నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి ఇవ్వాల్సిన ప్రత్యేక హోదా, కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం, రాజధానికి నిధులు, పోలవరం ప్రాజెక్టు ఇవ్వాల్సిన నిధులు, రైల్వే జోన్, వెనుకబడిన ప్రాంతాలైన ఉత్తరాంధ్ర, రాయలసీమలకు ప్రత్యేక ప్యాకేజీలు ఇవ్వడం లేదని పేర్కొన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై పల్లెత్తు మాట మాట్లాడడం లేదని, ఇంత మోసపూరిత వైఖరి రాష్ట్ర ప్రజలకు హాని చేస్తుందని తెలిపారు. పక్క తెలుగు రాష్ట్రం తెలంగాణ సిఎం కెసిఆర్‌ను చూసైనా ధైర్యం తెచ్చుకుని, కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన చట్టబద్ధమైన నిధుల రాబట్టాలని పేర్కొన్నారు. అభివృద్ధి కోసం అవసరమైతే ప్రతిపక్షాల అందరిని కలుపుకొని సిఎం జగన్ మోహన్ రెడ్డి కేంద్రంపై పోరాడాలని, సిపిఎం బహిరంగంగా విజ్ఞప్తి చేస్తోందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సెయిల్ ఆధ్వర్యంలోనే కేంద్ర ప్రభుత్వ నిధులతో జిల్లాలో ఐ గ్రేడ్ ఉక్కు పరిశ్రమ నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలోని వైసిపి రెండు ప్రజా వ్యతిరేక, ప్రజాస్వామ్య వ్యతిరేక పరిపాలన సాగిస్తున్నాయని విమర్శించారు. కార్యక్రమంలో సిపిఎం కడప నగర కార్యదర్శి ఎ.రామ్మోహన్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి.దస్తగిరి రెడ్డి, నగర కమిటీ సభ్యులు చంద్రారెడ్డి, ఓబులేసు, జమీల, బాధితులు పాల్గొన్నారు

రెట్టింపు వేతనాలు ఇవ్వాల్సిందే

ప్రజాశక్తి - కడప అర్బన్

సమావేశంలో మాట్లాడుతున్న చెప్పలి పుల్లయ్య

సెలవు రోజుల్లో, ఆదివారం పని చేస్తున్న కార్మికులకు రెట్టింపు వేతనాలు ఇవ్వాలని ఇవ్వాల్సి ందేనని ఆల్ ఇండియా అసంఘటిత కార్మికుల, ఉద్యోగుల కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం మీడియాతో మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని షాపింగ్‌మాల్‌ల్లో పనిచేస్తున్న కార్మికులు ఎవరికీ ఆదివారం సెలువులు ఇవ్వడం లేదన్నారు. సెలవు ఇవ్వని పక్షంలో కార్మిక చట్టం ప్రకారం ఆ రోజు డబుల్ పేమెంట్ ఇవ్వాలి, కాని ఎక్కడా కూడా అలా ఇవ్వడం లేదని తెలిపారు. సెలవు రోజుల్లో డబుల్ పేమెంట్ ఇవ్వకుండా పని చేయించుకుంటే బలవంతంగా వారితో పని చేయించుకోవడమే అని పేర్కొన్నారు. వీటిపై త్వరలో సంస్థల మీద అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. అధికారులు ఎప్పుడైనా పనిచేస్తున్న ప్రదేశాల్లోకి వెళ్లి అక్కడ కార్మికుల కష్టాలు అడిగి తెలుసుకుంటున్నారా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి అక్రమార్కులపై కొరడా ఝులిపించాలని డిమాండ్ చేశారు. కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఏఐయూడబ్లుఈసీ కమలాపురం అధ్యక్షుడు అశోక్, ఆటో యూనియన్ నగర అధ్యక్షుడు చంద్ర, ఉదయ్ పాల్గొన్నారు.

రైతు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - కడప అర్బన్



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

ఏపీ రైతు సంఘం కడప జిల్లా కమిటీ ముద్రించిన 2023 క్యాలెండర్‌ను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వరరావు మంగళవారం వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఉపయోగపడే విధంగా క్యాలెండర్‌ను ముద్రించిన రైతు సంఘం జిల్లా కమిటీకి అభినందనలు తెలియజేశారు. రైతులు వేసిన ప్రతి పంటను రైతు భరోసా కేంద్రంలో పంట నమోదు చేయించుకుని ఈ క్రాఫ్ట్ చేయించుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలు రైతులకు అందే విధంగా రైతు సంఘం కార్యకర్తలు కృషి చేయాలని తెలిపారు. క్యాలెండర్ ఆవిష్కరణలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోపాలకృష్ణయ్య, దస్తగిరి రెడ్డి, వ్యవసాయ శాఖ ఆఫీస్ ఏవో కృష్ణ, సుమంత్ రెడ్డి పాల్గొన్నారు.

వృద్ధుడికి పెన్షన్ కట్

ఒంటిమిట్ట (సిద్ధవటం) : మండలంలోని ఎస్. రాజంపేట బిసి కాలనీకి చెందిన నంద్యాల రామయ్య అనే వృద్ధుడికి జగనన్న వృద్ధాప్య పింఛను మూడు నెలలుగా రాలేదు. ఏమని అధికారులను ప్రశ్నిస్తే మీ కుమారుడు ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నాడని అందుకే రావడం లేదని సమాధానమిచ్చారని లబ్ధిదారుడు వాపోయారు. తన కుమారుడు ప్రభుత్వ ఉద్యోగి కాదని, ఒక చిన్న స్థాయి అవుట్ సోర్సింగ్ ఉద్యోగం చేస్తున్నారని తెలిపారు. మూడు నెలలుగా పింఛను కోత విధించారని పేర్కొన్నారు. అధికారులే విచారించి పింఛను వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

మత్స్యకారుల సంక్షేమానికి కృషి

ఒంటిమిట్ట : మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంఎల్‌ఎ మేడా మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఒంటిమిట్ట చెరువులో చేపల పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమం కోసమే చేపల పెంపకానికి శ్రీకారం చుట్టామని చెప్పారు. చేపలు పట్టే జాలర్లకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలవుతోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల అధికారులు, వైసిపి ప్రజాప్రతినిధులు, గొల్లపల్లి సర్పంచ్ లక్ష్మీనారాయణరెడ్డి, పెన్నాపేరూరు ఎంపిటిసి నారాయణరెడ్డి, మాధవరం సర్పంచ్ పన్నెల చంద్ర, వైసీపీ నాయకులు బొడ్డే రమణ నాయుడు, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్తాం

ప్రజాశక్తి-వల్లూరు

విద్యార్థులతో ఎంఎల్ఎ రవీంద్రనాథరెడ్డి

ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్లి విద్యార్థులకు ఉన్నత విద్య అందిస్తామని కమలాపురం నియోజ వర్గం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్ లో 248 మంది ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్నత స్థాయి విద్యను విద్యార్థులు అభ్యసించాలంటే మొబైల్ తప్పనిసరి అన్నారు. విద్యా ర్థులు ఉన్నత స్థాయికి వెళ్లి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేరు నిలబెటా లన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల సమన్వయకర్త అబ్బిరెడ్డి వీరారెడ్డి, తహశీల్దార్ నారాయణరెడ్డి, ఎంపిడిఒ జుబేదా, కుమారుని పల్లి సర్పంచ్ శ్రీనివాసులరెడ్డి , గోటూరు మాజీ ఎంపిపి శివకుమార్ రెడ్డి, ఎంపిటిసిలు రామకృష్ణారెడ్డి , గంగయ్య , వైసీపీ నాయకులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'ఉక్కు'ను ఏర్పాటు చేసే వరకూ పోరాటం

రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

పలు తీర్మానాలు ఆమోదం

ప్రజాశక్తి - కడప అర్బన్

సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షులు బి. నారాయణ

రాష్ట్ర విభజన హామీలో భాగంగా పార్లమెంటులో ఆమోదించిన జిల్లాలో ఉక్కు పరిశ్రమను సెయిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే వరకు పోరాటం చేస్తామని వక్తలు పేర్కొన్నారు. మంగళవారం వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో ఉక్కు సాధన ఐక్యవేదిక అధ్యక్షులు బి. నారాయణ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయి ఎనిమి దిన్నరేళ్లు పూర్తయిందని, ఇంతవరకు ఉక్కు పరిశ్రమపై పార్లమెంటులో చర్చించకపోవడం దారుణమమని వాపోయారు. అధికారంలోకి వచ్చిన టిడిపి, వైసిపి ఉక్కు పరిశ్ర మను సాధించడంలో విఫలమయ్యాయని విమర్శించారు. ప్రయివేట్ రంగంలో ఉక్కు పరిశ్రమను నిర్మిస్తామని సిఎం జగన్మోహన్ రెడ్డి పేర్కొనడాన్ని స్వాగతి స్తున్నామని తెలిపారు. ప్రయివేట్ రంగంలో ఎన్ని పరిశ్రమలు పెట్టుకున్న తమకు అభ్యంతరం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగంలో నిర్మిస్తే రిజర్వేషన్లు వర్తించి అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. ప్రయివేట్ రంగమైతే కేవలం కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు మాత్రమే ఉంటాయని తెలిపారు. రాయల సీమ యువతకు మేలు జరగాలంటే సెయిల్ ఉక్కు పరిశ్రమ నిర్మించాల్సిన అవ సరం ఉందని చెప్పారు. రాబోయే రోజుల్లో పార్లమెంటు వరకు పోరాటం తీసు కువెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి. చంద్రశేఖర్, టిడిపి సీని యర్ నాయకులు లక్ష్మిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నీలి శ్రీనివాసులు, సిపిఐ జిల్లా కార్య దర్శి చంద్ర, కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్తార్, సిపిఐ ఎంఎల్ నాయకులు డబ్ల్యు. రాము, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు డాక్టర్ శ్రీనివాసు లు, సిఐటియు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, పిడిఎస్‌పి అధ్యక్షులు గుర్రప్ప, బీసీ ఐక్యవేదిక జాతీయ నాయకులు అవ్వారు మల్లికార్జున, రాయలసీమ ఎస్సీ ఎస్టీ హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు జె.వి.రమణ, లోక్‌సత్తా జిల్లా అధ్యక్షులు దేవర శ్రీకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చిన్ని, శివకుమార్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గోపాలకృష్ణమూర్తి ప్రసంగించారు. తీర్మానాలను ఐక్యవేదిక జిల్లా కార్యదర్శి సి.ఆర్.వి. ప్రసాద్ ప్రవేశ పెట్టారు. కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయడం. దీక్షలు చేపట్టడం. సంతకాల సేకరణ మానవహారం. విజయవాడలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు. జీపు ప్రచార జాత. ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా. ప్రజలను సన్నద్ధం చేసేందుకు ప్రజాసంఘాల, కుల సంఘాల సమావేశాలు నిర్వహించడం వంటి తీర్మానాలను ఆమోదించారు

చట్టాలపై అవగాహన అవసరం

కడప అర్బన్ : ప్రతి ఒక్కరూ వినియోగదారుల చట్టాలపై అవగాహన పెంచుకుని వ్యాపారంలో చోటు చేసుకుంటున్న మోసాలను అరికట్టాలని జిల్లా వినియోగదారుల కమిషన్ అధ్యక్షులు అబ్దుల్ రసూల్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని విసి హాలులో వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, పౌర సరఫరాల శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా వినియోగదారుల కమిషన్ అధ్యక్షులు అబ్దుల్ రసూల్ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది డిసెంబర్ 24 నుంచి 30వ తేదీ వరకు వినియోగదారుల వారోత్సవాలను నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. వినియోగదారుల ఫోరమ్‌కు సంబంధించి కొన్ని సమస్యలను సమావేశం దృష్టికి తీసుకురావడం సంతోషించదగ్గ విషయమన్నారు. చాలామంది చట్టాలపై అవగాహన ఉన్నాఆచరణలో పెట్టకపోవడం వల్ల చాలా వరకు మోసపోతున్నారని అన్నారు. జిల్లా వినియోగదారుల కమిషన్ సభ్యులు మాట్లాడుతూ దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరూ ఒక వస్తువు కొనడంలో ఏదో రకంగా మోసపోతూనే ఉంటారని అన్నారు. ప్రస్తుతం జిల్లా కోర్టుకంటే వినియోగదారుల చట్టం ముందు ఎన్నో ఫిర్యాదులు వస్తున్నాయంటే వినియోగదారుల అవసరాలు ఏ స్థాయిలో ఉన్నాయో తెలుస్తోందన్నారు. జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం వ్యాపారం విస్తృతం అవుతున్న నేపథ్యంలో చాలావరకు మోసం కూడా చొరబడుతోందని పేర్కొన్నారు. ఇలాంటి సమయంలో వినియోగదారులుగా మనమే జాగ్రత్త పడాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల కమిషన్ సభ్యులు జిఎంబి మురళీకృష్ణ, జిల్లా పౌరసరఫరాల అధికారి ఎన్ వి సుబ్బారెడ్డి, జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం కన్వీనర్ సిపి రమేష్, పౌర సరఫరాల డీలర్లు, విద్యార్థులు హాజరయ్యారు.

దేవుని కడపలో 'ఇదేం ఖర్మ'

ప్రజాశక్తి- కడప అర్బన్

నగరంలోని 1, 2వ డివిజన్ దేవుని కడపలో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం ముఖ్య అతిథులుగా విచ్చేసిన టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వి.ఎస్. అమీర్ బాబు, రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి బి.హరి ప్రసాద్, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వికాష్‌హరి, నగర అధ్యక్షులు సానపురెడ్డి శివ కొండారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంటి ఇంటికి వెళ్లి ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో వార్డు ఇన్‌ఛార్జి మురికి నాటి రామంజనేయులు, నాగేశ్వర రావు, అనపర్తి నాగరాజు, నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్, పార్లమెంటు ఉపాధ్యక్షులు నక్కల శివరామ్, అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, నగర తెలుగు మహిళ అధ్యక్షు రాలు మురికినాటి సునీతా, ప్రధాన కార్యదర్శి వరదా పార్వతి, రాష్ట్ర నాయకులు సానపురెడ్డి రవిశంకర్ రెడ్డి, కొమ్మలపాటి సుబ్బరాయుడు, ద్వారకనాథ్, తెలుగు యువత అధ్యక్షులు మేకల వేంకటేష్ యాదవ్, నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, వార్డు ఇన్చార్జులు గాజులపల్లి రాఘవ, శ్రీనివాసులు, వరదా కిరణ్, సుధాకర్ యాదవ్, మరికినాటి శ్రీధర్, ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

ఇదేమి ఖర్మ కార్యక్రమంలో టిడిపి నాయకులు

ఇళ్ల నిర్మాణంలో అలసత్వం వద్దు

ప్రజాశక్తి కడప అర్బన్

జగనన్న గృహ నిర్మాణ పథకం, ప్రాధాన్యత భవన నిర్మాణ పనుల ప్రక్రియను వేగవంతంగా, యుద్ధప్రాతిపదికన చేసి లక్ష్యాన్ని అధిగమించాలని జెసి సి.ఎం. సాయి కాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సభాభవన్‌లో గృహనిర్మాణ శాఖ సమీక్షా సమావేశం నిర్వహించారు. జగనన్న కాలనీలు, ప్రయారిటీ బిల్డింగుల నిర్మాణ పురోగతి, మౌలిక వసతులు, జగనన్న సంపూర్ణ గృహహక్కు, ఓటీఎస్ ప్రక్రియల యాక్షన్ ప్లాన్ తో పాటు అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాల అమలు తీరు, పురోగతి తదితర అంశాలు, ఎజెండాలపై మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి ప్రత్యేక అధికారులు, హౌసింగ్ ఇంజినీర్ అధికారులతో జిల్లా జాయింట్ కలెక్టర్ సి.ఎం. సాయి కాంత్ వర్మ నేరుగా సమీక్షించారు. గృహ నిర్మాణాల లక్ష్య సాధన కోసం మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. ప్రతి వారమూ ప్రగతి నివేదికలు అందజే యాలన్నారు. సంక్షేమ పథకాలు ప్రజలకు సంతృప్త స్థాయిలో అందేలా ప్రతి అధికారి నిబద్ధతతో పని చేయాలన్నారు. ఈ సందర్భంగా మండలాలు, మున్సిపాలిటీల పరిధిలోని లే అవుట్లలో గృహ నిర్మాణ పనుల పురోగతిపై ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కడప, జమ్మలమడుగు, పులివెందుల ఆర్డీవోలు ధర్మచంద్రా రెడ్డి, శ్రీనివాసులు, వెంకటేష్, హౌసింగ్ పీడీ కృష్ణయ్యతో పాటు అనుబంధ శాఖల అధికారులైన నియోజకవర్గ, మండల ప్రత్యేకధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహాశీల్దార్లు,ఎంపిడివోలు, సంబంధిత శాఖల అధికారులు హాజరయ్యారు.

పాఠశాల విద్యా కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న రూట నాయకులు

ఉపాధ్యాయుల పోస్టులను కాపాడండి

ప్రజాశక్తి - కడప అర్బన్

ఉర్దూ పాఠశాలలను, ఉపాధ్యాయుల పోస్టులను కాపాడాలని రాష్ట్ర సమగ్ర శిక్ష కార్యాలయంలో పాఠశాల విద్యా కమిషనర్ సురేష్ కుమార్‌ని రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ (రూట) రాష్ట్ర అధ్యక్షులు లయన్ ఇమాంబాషా, అసోసియేట్ అధ్యక్షులు సయ్యద్ ముష్తాఖ్ హుసేన్ కలిసి వినతపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రూట రాష్ట్ర అధ్యక్షులు లయన్ ఇమామ్ బాషా మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉర్దూ సెక్షన్ పాఠశాలలను, అందులో విధులు నిర్వర్తించే ఉర్దూ ఉపాధ్యాయుల పోస్టులను క్రమబద్ధీకరణ నుంచి మినహాయింపు ఇస్తూ ఎదావిధిగా కొనసాగించాలని కోరారు. కొన్ని జిల్లాల్లో ఉన్నత అధికారుల ఆదేశాలకు విరుద్ధంగా ఉర్దూ మీడియం 3,4,5 తరగతులకు ఇతర మీడియం ఉన్నత పాఠశాలలలో విలీనం చేశారని వివరించారు. అదే విధంగా ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాలలలో అవసరమైన ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలలో అర్హత కలిగిన ప్రధానోపాధ్యాయులను నియమించాలని కోరారు. కార్యక్రమంలో రూట రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అబ్దుల్ మునాఫ్, రాష్ట్ర సహాయ ఆర్థిక కార్యదర్శి ముహమ్మద్ రఫీ, గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సమీవుల్లా, ఏలూరు జిల్లా నాయకులు ఇస్మాయిల్ పాల్గొన్నారు.

మెడికల్ మాఫియాను అరికట్టాలి : డివైఎఫ్ఐ

మాట్లాడుతున్న డివైఎఫ్ఐ నాయకులు చిన్ని

బద్వేలు : పట్టణంలో మెడికల్ మాఫియాను అరికట్టడంలో డ్రగ్స్ కంట్రోల్ అధికారులు విఫలమయ్యారని, కేవలం నామ మాత్రపు పర్యవేక్షణకే పరిమితమయ్యారని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని విమర్శించారు. మంగళవారం ఉదయం డివైఎఫ్ఐ పట్టణ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో విచ్చల విడిగా మెడికల్ షాపులున్నాయని, వీటిల్లో విచ్చలవిడిగా నకిలీ కంపెనీలు మందులు అమ్మకాలు చేస్తున్నారని పేర్కొన్నారు. అవసరం ఉన్నా, లేకున్నా తమ షాపుకు వచ్చే రోగిని భయపెట్టి యాంటీబయోటిక్ పేరుతో వందల రూపాయలు విలువచేసే మందులు అంటగట్టి రోగి జేబులు ఖాళీ చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జనరిక్ మందులను సైతం వందలాది రూపా యలకు విక్రయిస్తూ అక్రమార్జన చేస్తున్నారని వాపోయారు. ఉన్నత అధికారులు ఈ మెడికల్ మాఫియా పైన దృష్టి పెట్టి అక్రమాలకు పాల్ప డుతున్న దుకాణాల లైసెన్సులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పట్టణంలో చాలా మెడికల్ దుకాణాలు అడ్డగోలుగా మందులను విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. సమావేశంలో డివైఎఫ్ఐ నాయకులు విజయ్, రాహుల్ పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ అభినందనీయం

ప్రజాశక్తి-పోరుమామిళ్ల

దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ సుధా

చిత్తా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేయడం అభినం దనీయమని బద్వేల్ ఎంఎల్ఎ డాక్టర్ సుధా పేర్కొన్నారు. పట్టణంలోని బ్రయాన్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వద్ద ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ వ్యవస్థాపకులు చిత్తా థామస్ రెడ్డి, గీత ఏరువా సహకారంతో 150 మంది ఆటో కార్మికులు, ఫొటోగ్రాఫర్స్‌కు ఎంఎల్ఎ చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న చిత్తా కుటుంబానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇలాంటి సేవాల కార్యక్రమాలు మరిన్ని చేయాలని సూచించారు. రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ మదర్‌థెరిసా ఫౌండేషన్, ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సేవా సంస్థల ద్వారా అందుతున్న సేవలు ప్రతి ఒక్కరూ అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఇంకా మండలంలోని తిమ్మారెడ్డిపల్లె, టేకూరుపేట, ఎర్రసాల, రాజా సాహెబ్ పేట, నాలు సచివాలయాల పరిధిలోని వాలంటీర్లకు, హరిత రాయబారులకు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి ముత్యాల ప్రసాద్, బద్వేల్ యూత్ లీడర్ చిత్తాగిరి ప్రణీత్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి పాలకొలను రామ సుబ్బారెడ్డి, సర్పంచులు రమణారెడ్డి, సురేంద్ర, రవిచంద్రారెడ్డి, గాజులపల్లె జనార్ధన్ రెడ్డి, బాలిరెడ్డి, హరిచంద్ర రెడ్డి, మాల్యాద్రి, ఎంపిటిసి ఓబుళపతి, ఎంపిడిఓ నూర్జహాన్, ఎస్ఐ హరిప్రసాద్ పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కడప అర్బన్ : కార్మికులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి కవిత సూచించారు. డిఎల్ఎస్ఎ ఆధ్వర్యంలో రాజీవ్ గృహకల్పలో ప్రి అరెస్ట్, అరెస్ట్, రిమాండ్ స్టేజ్, పారిశ్రామిక కార్మికులు మొదలగు అంశాలపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రి అరెస్ట్, అరెస్ట్, రిమాండ్ స్టేజ్ గురించి వివరించారు. పారిశ్రామిక కార్మికులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడప వారిని సంప్రదించవచ్చు అన్నారు. కార్యక్రమంలో రిమ్స్ ఎస్ఐ, ప్రజలు పాల్గొన్నారు.

బయోటెక్నాలజీలో విద్యార్థికి డాక్టరేట్

కడప అర్బన్ : యోగి వేమన విశ్వవిద్యాలయం బయో టెక్నాలజీ శాఖ పరిశోధన విద్యార్థి గుంటి మల్లికార్జునకు వైవీయూ డాక్టరేట్ ను ప్రకటించింది. ఈయన బయో టెక్నాలజీ శాఖ ఆచార్యులు ఎ. చంద్ర శేఖర్, పర్యవేక్షణలో 'ఆంధ్ర ప్రదేశ్‌లోని రాయలసీమ ప్రాంతంలోని కొన్ని మంచినీటి శైవల సేకరణ, మాలిక్యులర్ జెనెటిక్ క్యారెక్టరైజేషన్, వాటి సాధ్యమైన బయోటెక్నాలజికల్ అప్లికేషన్లు (కలెక్షన్ మాలిక్యులర్ జెనెటిక్ క్యారెక్టర్ వైజేషన్ ఆఫ్ సమ్ ఫ్రెష్ వాటర్ ఆల్గే ఆఫ్ రాయలసీమ రీజియన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ అండ్ దేర్ పాజిబుల్ బయోటెక్నాలజికల్ అప్లికేషన్)' అనే అంశంపై పరిశోధన చేశారు. నిపుణుల బృందం గుంటి మల్లికార్జున రూపొందించిన పరిశోధన గ్రంథం అధ్యయనం చేసి డాక్టరేట్ కు అర్హత ఉందంటూ నిర్ధారించారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

రాయచోటి టౌన్: యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని రాయచోటి అర్బన్ ఎస్ఐ నరసింహారెడ్డి అన్నారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై ప్రత్యేకంగా తయారు చేసిన కరపత్రాలను ఆయన మంగళవారం జిల్లా కేంద్రంలోని పాఠశాలు, కళాశాలు, బహిరంగ ప్రదేశాల్లో ఉన్న విద్యార్థులకు, యువకులకు పంపిణీ చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాద కద్రవ్యాల వినియోగం వల్ల కల్గే అనర్థాలను వివరించారు. పట్టణ పరిధిలో ఎవరైనా మాదకద్రవ్యాలను విక్రయిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రామచంద్ర పాల్గొన్నారు.

రాజంపేట అర్బన్: దురాలవాట్లు జీవితాన్ని అంధకారం చేస్తాయని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బి.పురుషోత్తం తెలియజేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాల వినియోగం-దుష్ప్రభావాలు అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మహిళ పోలీసులు వి.ఎన్. దీప్తి, బి.విజయ కుమారి, ఎన్.రోజా, కె.ఎన్.ఆర్.పావని, అధ్యాపక సిబ్బంది వి.హరిశ్చంద్ర, బి.సుబ్బరాయుడు, బి.నాగరాజా పాల్గొన్నారు.

ప్రజల చెంతకే పాలన : ఎమ్మెల్యే

ఆర్‌బికెను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

వైసిపి ప్రభుత్వంలో ప్రజల చెంతకే పాలన అని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని హనుమన గుత్తి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆర్‌బికె, విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్లను మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి, సంబటూరు ప్రసాద్‌రెడ్డి, సిఐ మంజునాథరెడ్డి, ఎఇ శ్రీకాంత్‌రెడ్డి, స్థానిక ఎంపి టిసి, సర్పంచు, ఆరోగ్య శాఖ, సచివాలయం సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

'వెన్నపూస'కు మద్దతివ్వాలి : వైసిపి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెన్నపూస రవీంద్రారెడ్డికి మద్దతు ఇవ్వాలని వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వైయస్ భాస్కర్‌రెడ్డి కోరారు. ఆ మేరకు స్థానిక భాకరాపురంలోని ఆయన నివాసం వద్ద మంగళవారం కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. అనంతరం భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ త్వరలో జరగబోయే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బలపరిచిన అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మెన్ వరప్రసాద్, రాష్ట్ర సివిల్ సప్లయ్ డైరెక్టర్ హాల్ గంగాధర్‌రెడ్డి, కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్, వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ నాయకులు వెంకటనాథరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు

కరపత్రాలను ఆవిష్కరించిన వైఎస్ భాస్కర్‌రెడ్డి

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - మైలవరం

సోమవారం మైలవరం జలాశయంలో ఆత్మహత్య చేసుకున్న దంపతులు పళ్ల గోవర్ధన్, వరలక్ష్మీల ఇద్దరు పిల్లలను మంగళవారం దేవగుడి ఆదినారాయణరెడ్డి సోదరుడు రామాంజనేయరెడ్డి, గోన పురుషోత్తమరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా వారి పిల్లలకు రూ.50వేలు ఆర్థికసాయం అందజేశారు.

బాబుకు నగదును అందజేస్తున్న రామాంజనేయరెడ్డి

సమస్యలను పరిష్కరించాలని కార్మికుల వినతి

వినతిపత్రమిస్తున్న ఆర్‌టిపిపి కాంట్రాక్టు కార్మికులు

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

మండల పరిధిలోని ఆర్‌టిపిపిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు మంగళవారం టిడిపి ఎమ్మెల్సీ అశోక్‌బాబు, జమ్మలమడుగు టిడిపి ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి, టిడిపి జిల్లా నాయకులను కలిసి తమ సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ కార్మికులు మాట్లాడుతూ తమ సమస్యలను వారికి విన్నవించారు. వైసిపి అధికారంలోకి రాగానే కాంట్రాక్ట్ కార్మికులనందరినీ బేషరతుగా రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్ల అవుతున్నా ఆయన హామీని నిలబెట్టుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యపై పార్టీ తరపునపెద్ద ఎత్తున ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కార్మికులు కోరారు. కార్యక్రమంలో జెఎసి నాయకులు, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

రేపు పద్యపఠన పోటీలు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

వేమన సేవాసమితి ఆధ్వర్యంలో ఈనెల 29న ఉదయం 9గంటలకు వేమన పద్య, చిత్రలేఖన పోటీలు నిర్వహించనున్నట్లు సమితి అధ్యక్షులు మురికూటి సూర్యనారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి గజ్జల వెంకటేశ్వరరెడ్డి మంగళవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. అనిబిసెంట్ మున్సిపల్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలోని జిల్లా గ్రంథాలయంలో పోటీలు నిర్వహిస్తామన్నారు. విజేతలకు మూడు విభాగాల్లో (సబ్ జూనియర్, జూనియర్, సీనియర్) విడివిడిగా ప్రథమ బహుమతి రూ.1000, ద్వితీయ రూ.600, తృతీయ రూ,400 అందజేస్తామన్నారు. పట్టణంలోని ప్రభుత్వ, ప్రయివేటు విద్యార్థులు పాల్గొనవచ్చన్నారు. వివరాలకు 98493 54729ను సంప్రదించాలన్నారు.

పింఛన్ల తొలగింపుపై అపోహలొద్దు

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

పింఛన్ల తొలగింపుపై ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని హనుమనగుత్తి గ్రామంలో మంగళవారం ఎమ్మెల్యే గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి గడపకు తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్థానిక ప్రజలు పింఛన్ల సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎవరి పింఛన్లు అలాగే అందుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి, ఎంపిటిసి, సర్పంచు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

భరోసా కల్పించాలని వేడుకోలు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ఇటీవల ప్రభుత్వం చేపట్టిన పింఛన్ల తనిఖీలో భాగంగా పలు విభిన్న ప్రతిభావంతుల పింఛన్లు తొలగించడం అన్యాయమని రాష్ట్ర మదర్‌థెరిస్సా విభిన్నప్రతిభావంతుల సేవాసమితి సభ్యులు పేర్కొన్నారు. ఆ మేరకు మంగళవారం వారు మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విభిన్నప్రతిభావంతులు మాట్లాడుతూ తాము ఎలాంటి పనులు చేసుకోలేక ప్రభుత్వం మంజూరు చేసే సామాజిక పింఛన్లపైననే ఆధారపడి ఉన్నామన్నారు. ఇలాంటి వారికి భరోసా కల్పించే బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు. కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు మహమ్మద్‌బాషా, బధిరుల రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మికిశోర్, వెంకటసుబ్బయ్య, అల్తాఫ్‌అస్లాం, హనుమంత్, ఖాజా హుసేన్‌సా పాల్గొన్నారు.

కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న విభిన్న ప్రతిభావంతులు

విద్యపై సిఎం జగన్ ప్రత్యేక దృష్టి

పులివెందుల : ట్యాబ్‌లు అందిస్తున్న ఓఎస్‌డి, చిన్నప్ప, వరప్రసాద్

మైదుకూరులో ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

విద్యపై సిఎం జగన్ ప్రత్యేక దృష్టి పెట్టారని పాడా ఓఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వల్లపు వరప్రసాద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ గోటూరు చిన్నప్ప పేర్కొన్నారు. పట్టణంలోని రవీంద్రనాథ హైస్కూల్లో మంగళవారం ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను నాడు-నేడు ద్వారా వేలకోట్ల రూపాయలు వెచ్చించి అన్ని వసతులు సమకూర్చారని తెలిపారు. విద్యకు పేదరికం అడ్డు రాకూడదనే ఉద్దేశంతో అమ్మఒడి, విద్యా కానుక, విద్యా దీవెన వంటి పథకాలు తీసుకొచ్చారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, పురపాలక వైస్ చైర్మన్ హఫీజ్, ఎంఇఒ వీరారెడ్డి, కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్, పెద్దిరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మైదుకూరు : మైదుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. 8వ తరగతి చదువుతున్న 695 మంది విద్యార్థులకు, 79 మంది ఉపాధ్యాయులకు ట్యాబ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన చదువులు ఇవ్వడమే సిఎం జగన్ లక్ష్యమన్నారు. రాష్ట్రంలో విద్యార్థుల కోసం ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు ఏ ఇతర రాష్ట్రాల్లో లేవన్నారు. విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించాలనే లక్ష్యంతో సిఎం జగన్ ట్యాబ్‌ల పంపిణీ చేశారన్నారు. మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర. జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధా నోపాధ్యాయులు బాల గంగాధర్, చాపాడు ఎంపిపి లక్ష్మయ్య, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

చాపాడు : పోటీ ప్రపంచంలో విద్యార్థులు ముందుండాలని, అందుకు అనుగుణంగా ప్రాథమిక స్థాయి నుంచే వారిని అన్ని విధాలా సన్నద్ధం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి తెలిపారు. స్థానిక జిఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆయన 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల పరిధిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న 300 మంది విద్యార్థులకు, 54 మంది ఉపాధ్యాయులకు ట్యాబ్‌లను ప్రభుత్వం ఉచితంగా అందజేసిందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి టి.లక్ష్మయ్య, జడ్‌పిటిసి జె.రాజి, ఎంపిడిఒ శ్రీధర్ నాయుడు, ఎంఇఒ రవిశంకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌస్ మొద్దీన్, సర్పంచు మహబూబ్ బీ, విద్యా కమిటీ చైర్మన్ బాబ్జి, వైస్ చైర్మన్ ఎల్.సుభాషిని, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు రాజశేఖర్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, జిల్లా పరిషత్ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది విద్యార్థులు, వైసిపి మండల నాయకులు రామ్మోహన్‌రెడ్డి, వినయ్‌కుమార్‌రెడ్డి, శాంతరాజు, జయరామిరెడ్డి, జయసుబ్బారెడ్డి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ముద్దనూరు : ఆన్‌లైన్ ద్వారా నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ప్రభుత్వం మంజూరు చేసిన ట్యాబ్‌లను మంగళవారం బాలుర ఉన్నత పాఠశాలలో మాజీ ఎంపిపి మునిరాజారెడ్డి, ఎంపి డిఒ రమణారెడ్డి అందజేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి, ఉప సర్పంచు వీరాంజనేయరెడ్డి, ప్రధానోపాధ్యాయులు సుధాకర్, ఉపాధ్యాయులు పద్మావతి, భాస్కర్, జయాకర్, మాధవ్‌రెడ్డి, రాము, సిఆర్ పిలు పాల్గొన్నారు.

వేంపల్లె : విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో సిఎం జగన్ నూతన విద్యా విధానాన్ని ప్రవేశపెట్టారని ఎంపిపి లక్ష్మి గాయత్రి పేర్కొన్నారు. మండలంలోని తాళ్లపల్లె, వేంపల్లె జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లో మంగళవారం విద్యార్థులకు ట్యాబులను ఎంపిపి, వార్డు మెంబర్ ముత్యాల ఆంజనేయులు, ఎంపిటిసి భారతి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల చైర్మన్లు గురు ప్రసాద్, మోహన్ పవర్, గంగాదేవి, తాళ్లపల్లె ఉప సర్పంచు రామకృష్ణారెడ్డి, ప్రధానోపాధ్యాయులు విజయకుమారి, దస్తగిరి, వెంకట రమణయ్య, వార్డు మెంబర్ ఆంజనేయులు, ఉపాధ్యాయులు ఓబులేసు, శ్రీనువాసులు, సిఆర్‌పి కళ్యాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

బ్రహ్మంగారిమఠం : మండల కేంద్రంలోని బాలుర హైస్కూల్‌లో మంగళవారం ఎంపిపి వీరనారాయణరెడ్డి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణి చేశారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి విద్యార్థులు 504 మందికి అందజేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ వెంగమునిరెడ్డి, విద్యా శాఖ అధికారి పుల్లయ్య, ప్రధానో పాధ్యాయులు విజయకుమారి, లక్ష్మీదేవి, ఓబుల్‌రెడ్డి, శివశంకర్, రమణ రాజు, మూర్తి పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు : పేదరికం చదువుకు అడ్డుకాకూడదనేది వైసిపి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలోని 8వ తరగతి విద్యార్థులు దాదాపు 1900 మందికి మంగళవారం ఆయన అనిబిసెంట్ ఉన్నత పాఠశాలలో ట్యాబ్‌లను పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మిదేవి, వైఎస్ చైర్మన్ బంగారు మునిరెడ్డి, ఎంపిపి సానబోయిన శేఖర్‌యాదవ్, 4వ వార్డు కౌన్సిలర్ వరికూటి ఓబులరెడ్డి పాల్గొన్నారు.

వివిఎం పరీక్షలో విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

కేంద్ర ప్రభుత్వం నిర్వహించే విద్యార్థి విజ్ఞాన మంథన్ (వివియం) పరీక్షలో స్థానిక వైయంఆర్ కాలనీకి చెందిన శ్రీ అరబిందో ఇంటగ్రల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఆ మేరకు స్కూల్ కమిటీ అధ్యక్షులు వంకధార వీరభద్రయ్య, ప్రధానోపాధ్యాయులు జ్యోతిర్మయి, పరంజ్యోతి మంగళవారం విలేకరులతో మాట్లాడారు. భారత ప్రభుత్వం, కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ సంయుక్తంగా నిర్వహించిన వివియం పరీక్షలో కడప జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సాధించి రాష్ట్రస్థాయి క్యాంప్‌నకు ఎంపికైనట్లు తెలిపారు. జిల్లా స్థాయి 15 ర్యాంకుల్లో 12 ర్యాంకులు తమ విద్యార్థులు కైవసం చేసుకోవడం అభినందనీయమన్నారు. 10వ తరగతికి చెందిన చేతన్‌కృష్ణ, 9వ తరగతికి చెందిన క్రిష్ అర్జున్‌రెడ్డి, సిద్ధార్థ శశివర్ధన్, సాయికీర్తిభాయ్, 8వ తరగతికి చెందిన సాయివరుణ్, ప్రదీప్‌గౌడ్, 7వ తరగతికి చెందిన చరణ్‌రెడ్డి, మహేంద్ర, 6వ తరగతికి చెందిన పగడాల శివ శ్రీమహాలక్ష్మి, పాలెం సంజీవ రుషి,రాయవరం సుధీష్ణ, వంకధార వెంకటనాగ వికాస్ ప్రతిభ కనబరచినట్లు వివరించారు. విద్యార్థులను వివియం స్కూల్ కో-ఆర్డినేటర్ భరత్‌రెడ్డి, ఉపాధ్యాయులు అభిందించారు.

మొక్కలు నాటి పచ్చదనం పెంచాలి

ప్రజాశక్తి - వేంపల్లె

మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యోగాంజనేయులు కోరారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం వేంపల్లె జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ మొక్కలు నాటే కార్యక్రమం దేశ భవిష్యత్‌కు ఎంతో ఉపయోగకరమన్నారు. భావితరాలకు ఈ చిన్న మొక్కలు మహావృక్షాలుగా మారి నేటి బాలలే రేపటి పౌరులు లాగా పాఠశాలలో పచ్చదనం నెలకొంటుందన్నారు. పాఠశాల ఆవరణలో 40 మొక్కలు నాటడం గొప్ప విషయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం హర్షణీయమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటరమణయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఎం.ఓబుల్‌రెడ్డి, డాక్టర్ మల్లేశ్వరమ్మ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న ప్రిన్సిపల్ డాక్టర్ యోగాంజనేయులు

ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలి : ఎమ్మెల్సీ

నందిపల్లెలో ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్సీ బిటెక్ రవి

ప్రజాశక్తి - వేంపల్లె

పింఛన్లు తొలగిస్తున్న వైసిపి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలని ఎమ్మెల్సీ బిటెక్ రవీంద్రనాథ్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని నందిపల్లె గ్రామంలో మంగళవారం ఆయన ఇదేం కర్మ మనరాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని టిడిపి మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. వైసిపి పాలనపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పార్థసారథిరెడ్డి, మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, బిసి సెల్ ప్రధాన కార్యదర్శి డక్కా రమేష్, మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇనాయతుల్లా, మైనార్టీ మండల కన్వీనర్ తెలంగాణ వలి, పట్టణ అధ్యక్షుడు ఆర్‌వి రమేష్, వీరబద్ర, రామగంగిరెడ్డి, మహబూబ్ షరీఫ్, కడప పార్లమెంటు ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షుడు రవికుమార్, గౌస్‌బాబా, నాయకులు పాల్గొన్నారు.

విద్యా రంగ సమస్యలపై పోరాటాలు : ఎస్ఎఫ్ఐ

రాయచోటి టౌన్ : విద్యా రంగ సమస్యలపై పోరాటం ఉధృతం చేస్తామని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రమణ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలో స్థానిక జూనియర్ కళాశాల ఆవరణంలో ఎస్ఎఫ్ఐ రాయచోటి పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిస్కారం కోసం ఎస్ఎఫ్ఐ నిరంతరం పని చేస్తుందని, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులు పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. బైజూస్ సంస్థతో ప్రభుత్వ విద్యారంగంలో ఎలాంటి మార్పు రాదని పేర్కొన్నారు. కార్పొరేట్, ప్రయివేట్ విద్యా సంస్థల ఫీజులకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని రాయచోటిలో ఉధృతం చేస్తామన్నారు. నూతన విద్యా విధానానికి, ఎయిడెడ్ విద్యా సంస్థలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, స్థానిక విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని వారు చెప్పారు.

నూతన కమిటీ ఎన్నిక

13 మందితో రాయచోటి పట్టణ నూతన పట్టణ కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నిరంజన్ కుమార్, పట్టణ కార్యదర్శిగా గణేష్ బాబు, పట్టణ ఉపాధ్యక్షులుగా మధుసూదన్, తులసినాథ్, పట్టణ సహాయ కార్యదర్శులుగా నాగసునీల్, దుర్గ ప్రసాద్, శివకుమార్, ఫక్రుద్దీన్ ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా రాజు, శ్రీనాథ్, రాము, ప్రసాద్, శివశంకర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

యువకుల మధ్య ఘర్షణ : నలుగురు అరెస్టు

ప్రజాశక్తి-ప్రొద్దుటూరు

పట్టణ పరిధిలోని శ్రీరాములపేటలో సోమవారం అర్ధరాత్రి యువకుల మధ్య జరిగిన ఘర్షణలో నలుగురిని అరెస్ట్ చేసినట్లు త్రీటౌన్ సిఐ నారాయణ యాదవ్ తెలిపారు. మంగళవారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శ్రీరాములపేటకు చెందిన వడ్ల పవన్‌కు, సలావుద్దీన్ మధ్య మోటర్‌సైకిళ్లు ఢీకొన్న విషయమై చిన్న వాదులాట చోటుచేసుకుంది. దీన్ని మనసులో పెట్టుకొని సలావుద్దీన్ అతని స్నేహితులు మహమ్మద్ అస్లాం, షేక్ ఇసాక్, షేక్ మహమ్మద్ హుశేన్ కలిసి అదే రాత్రి కాన్పుల ఆసుపత్రి వద్ద పవన్‌ను అతని తల్లిదండ్రులపై కట్టెలతో దాడి చేశారన్నారు. ఈ దాడిలో వవన్‌కు ఇతని తండ్రి మధుసూదనాచారికి బలమైన రక్తగాయాలు అయ్యాయన్నారు. స్థానికులు సంఘటనా స్థలానికి చేరుకునేటపప్పటికే వవన్ కుటుంబాన్ని చంపుతామని బెదిరిస్తూ పారిపోయినట్లు తెలిపారు. ఈ కేసులో నలుగురి అరెస్ట్ చేసినట్లు సిఐ తెలిపారు. వీధుల్లో సమస్యలేమైన ఉంటే 100కు ఫోన్ చేయాలన్నారు. చట్టాన్ని ఎవరూ అతిక్రమించరాదన్నారు. పట్టణంలో ప్రతిచోట బ్లూకోల్ట్ పెట్రోలింగ్ జరుగుతోందన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించరాదని సిఐ సూచించారు.

విలేకరులతో మాట్లాడుతున్న సిఐ నారాయణ యాదవ్

ఆటోనగర్ పనులను గడువులోగా పూర్తి చేయాలి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని కదిరి రోడ్డులో నిర్మిస్తున్న ఆటోనగర్ నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి వైఎస్ భాస్కర్‌రెడ్డి గుత్తేదారులకు సూచించారు. మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హఫీజ్, కమిషనర్ నరసింహారెడ్డితో కలిసి ఆయన మంగళవారం ఆటోనగర్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం లయోలా డిగ్రీ కాలేజి సమీపంలో ఉన్న ఆటో నగర్‌ను కదిరి రోడ్డులోకి మార్చామని, ఈ పనులు దాదాపుగా పూర్తి కావచ్చాయని తెలిపారు. జనవరిలో ఆటోనగర్‌ను అక్కడికి తరలిస్తామన్నారు. అక్కడ ఉన్న పలు సమస్యలను అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, పలువురు అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న వైఎస్ భాస్కర్ రెడ్డి

కొత్త వేరియంట్‌తో అప్రమత్తత ముఖ్యం

ప్రజాశక్తి - వేంపల్లె

చైనా నుంచి వ్యాప్తి చెందుతున్న కరోనా కొత్త వేరియంట్‌తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ విశ్వనాథరెడ్డి సూచించారు. మండలంలోని ఇడుపులపాయ-1 సచివాలయం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు, ప్రజలకు కరోనా పట్ల అవగాహన కల్పించారు. జర్వం, గొంతునొప్పి, దగ్గు, జలుబు, తలనొప్పి, ముక్కు కారడం వంటి లక్షణాలు ఉంటే కరోనా నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని కోరారు. గర్భిణులు రక్త పరీక్షలు చేయించుకోవాలని కోరారు. కరోనా లక్షణాలు ఉంటే ఐసోలేషన్‌లో ఉండి పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. కరోనా నియంత్రణలో భాగంగా ప్రతి ఒక్కరూ మాస్కు, శానిటైజర్ వాడాలన్నారు. ఇడుపులపాయ-1 సచివాలయం సిహెచ్‌ఒ కె.ప్రియదర్శిని, ఎఎన్ఎంఎస్ రామతులసి, ఆశా కార్యకర్త జి.లక్ష్మీదేవి, పాఠశాల సిఆర్‌పి నాగరాణి పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న విశ్వనాథరెడ్డి

విద్యుత్ శాఖపై నిర్లక్ష్యం తగదు

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

అత్యవసర సేవల్లో ముఖ్యమైన విద్యుత్ శాఖ పట్ల ప్రభుత్వానికి నిర్లక్ష్యం తగదని జిల్లా టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు ఆర్. శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని ఆర్‌టిపిపిలో మంగళవారం ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 2014లో చంద్రబాబు హయాంలో విద్యుత్ సంక్షోభంపై మూడు నెలలు దృష్టి పెట్టి, అధిగమించారని గుర్తు చేశారు. మంగళవారం జిల్లా టిడిపి నాయకుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమ్మలమడుగు టిడిపి ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి, ఎమ్మెల్సీలు బీటెక్ రవి, శివనాథ్ రెడ్డి, అశోక్ బాబు, టిడిపి జిల్లా అధ్యక్షులు లింగారెడ్డి, పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రామగోపాల్ రెడ్డి హాజరయ్యారు. పలువురు ప్రసంగించారు. టిడిపి మండల ఇన్‌ఛార్జి జయరామిరెడ్డి, టిఎన్‌టియుసి రాష్ట్ర, జిల్లా నాయకులు, ఆర్‌టిపిపి యూనియన్ నాయకులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న భూపేష్ రెడ్డి

'సున్నా వడ్డీ'కి ప్రభుత్వం సున్నం

- మాజీ ఎంపీ డాక్టర్ తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

రైతుల పంట రుణాలకు సంబంధించి జగన్ ప్రభుత్వం సున్నా వడ్డీ పథకానికి సున్నం పెట్టి, పావలా వడ్డీ పథకానికి పాడె కట్టిందని మాజీ ఎంపి డాక్టర్ తులసిరెడ్డి విమర్శించారు. మంగళవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో రైతులు సకాలంలో పంట రుణాలు చెల్లిస్తే రూ.లక్ష వరకు సున్నా వడ్డీ పథకం వర్తించేదన్నారు. రూ.1లక్ష నుంచి రూ.3లక్షల వరకు పావలా వడ్డీ పథకం వర్తించేదని తెలిపారు. జగన్ ప్రభుత్వంలో పావలా వడ్డీ పథకాన్ని పూర్తిగా ఎత్తేశారని విమర్శించారు. ఒక్కో మహిళా సంఘానికి రూ.6 లక్షల వరకు సున్నా వడ్డీ పథకాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రొద్దుటూరు : రైతుల పంట రుణాలకు సంబంధించి జగన్ ప్రభుత్వం సున్నా వడ్డీ పథకానికి సున్నం పెట్టి, పావలా వడ్డీ పథకానికి పాడె కట్టిందని కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి నజీర్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.

గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని కేతవరం రెవెన్యూ పొలంలో కుందూ బ్రిడ్జి సమీపంలో మంగళవారం గుర్తు తెలియని మహిళ శవాన్ని స్థానికులు గుర్తించారు. బద్రిపల్లె గ్రామానికి చెందిన యువకులు కాలక్షేపం కోసం కుందూ బ్రిడ్జి వద్దకు వెళుతుండగా, కుక్కలు మొరుగుతుండడంతో వారు పరిశీలించగా బురద కుంటలో శవం కనిపించింది. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సిఐ నరేంద్రరెడ్డి, ఎస్ఐ డాక్టర్ నాయక్ సంఘటన ప్రదేశాన్ని పరిశీలించారు. కుందూ నది పక్కనే ఉన్న గుంతలో దాదాపు 40 ఏళ్ల వయసు ఉండే మహిళ శవంగా గుర్తించారు. ప్రమాదమా, హత్యనా అనే విషయం పోలీసుల దర్యాప్తు తేలాల్సి ఉంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కార్యక్రమంలో విఆర్‌ఒ శ్రీనువాసులరెడ్డి, విఆర్ఎలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

PASSPORT MISSING

I, YASIN QAUSER KHANUM D/o. ATLUR MAHABOOB ALI KHAN, residing at D.No.6/184, Buranddin Street, Kadapa, Y.S.R.Dist., Andhra Pradesh- 516001. Passport Bearing No.E1991101, The Said Passport is not received by me and unable to trace it out, it is missing beyond recovery till of this date.

IN THE COURT OF THE HON'BLE PRL.SENIOR CIVIL JUDGE, KADAPA.
I.P.NO. 55 OF 2022

Between:
Tadipathri Brahmham son of T.Aswartha Narayana Hindu, aged 53 years, un-employee, residing at D.No. 2/324, BalajiNagar, Kadapa City, Kadapa District. **... Petitioner / Debtor**

And

1. M.Nagaraju son of Reddenna, Hindu, aged about53 years, business, residing at D. No. 8/.389-4,Chandra Mouli Nagar, Kadapa City.
2.K.Reddy Sai Lokesh son of K. Sreenivasulu Hindu,aged about 27 years, Business, residing at D. No.94/43, R.P.S. Nagar, Ramachandraiah Colony,Kadapa City. **...Respondents /Creditors**

GENERAL PUBLIC NOTICE

The above-named petitioner filed the above I.P. prayingthe Hon'ble Court to declare him as an insolvent and dischargehim from "A" schedule liabilities and also for other reliefs. Ifthe respondents or any persons are having objections,appeared before the above-named Hon'ble Court on 04-01-2023 at about 10.30 A.M. Otherwise the matter will bedecided as exparty.

// By order of the court//
P. GANGI REDDY
ADVOCATE,
KADAPA.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE:: KADAPA
O.S.NO : 490/2021

Karnataka Bank Ltd., KadapaRep. by its Branch Manager.
...Plaintiff

Vs

Mula Eswar Reddy and 2 others.
...Defendants

To
Mula Eswar Reddy, S/o. M.Muni ReddyResiding at Mulavaripalli (V),Bhumayapalli, Khajipet (M),Y.S.R.Kadapa District.

NOTICE TO DEFENDANT NO-1

Take notice that the plaintiff has instituted a suit against you for recovery ofRs.4,36,828-06 Paise you are hereby summoned to appear in the Court inperson or by a pleader duly instructed and able to answer all materialquestions on 27-01-2023 at 10-30 AM in the forenoon without fail,otherv ise the matter will be decided against you as per law.

// By order of the court//
A.RAVINDRANATH,
Advocate For Plaintiff,
KADAPA, A.P.

పింఛన్ల రద్దు దుర్మార్గం : టిడిపి

రాయచోటి: రాష్ట్రంలో జగన్‌రెడ్డి ప్రభుత్వం పేదల పెన్షన్లు తొలగించడం అన్యాయమని టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి వతన్ నిస్సార్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సర్వేల పేరుతో, ఏదో ఒక కుంటి సాకుతో వృద్ధులు, నిరుపేదల పెన్షన్లు తొలగించి వారికి నోటీసులు జారీ చేయడం దారుణమని వాపోయారు. రాయచోటి పరిధిలో సుమారు మూడు వేల మంది వరకు పింఛన్లు తొలగించడం బాధాకరమని పేర్కొన్నారు. రాష్ట్రంలో 1.60 వృద్ధాప్య పెన్షన్లు నిలిపివేయడం ప్రభుత్వ దుర్మార్గ చర్య అన్నారు. నిరుపేదలకు చెందిన వృద్ధులకు కార్లు, బంగళాలు, వాహనాలు ఉంటాయా అని ఆయన వైసిపి నాయకులను సూటిగా ప్రశ్నించారు. పేద ప్రజల పెన్షన్ల రద్దు చేసే యోచనను తక్షణం మానుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రూరల్ మండల అధ్యక్షులు మురికినాటి సుబ్బా రెడ్డి, మాజీ సర్పంచ్ రవీంద్రనాయుడు, వీరభద్ర టెంపుల్ మాజీ చైర్మన్ ఎద్దుల లక్ష్మీ ప్రసాద్, రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు వతన్ సలీం, టిడిపి మైనార్టీ సీనియర్ నాయకుడు న్యూ ఆంధ్ర ముబారక్ పాల్గొన్నారు.

యూరియా కోసం అష్టకష్టాలు

పొలంలో యూరియా చల్లుతున్న రైతు (ఫైల్ ఫోటో)

- దుకాణాల్లో నో స్టాక్ బోర్డులు
- కృత్రిమ కొరత సృష్టిస్తున్న వ్యాపారులు
- పట్టని అధికారులు
- ఇబ్బందుల్లో రైతులు

ప్రజాశక్తి గుర్రంకొండ

యూరియా కోసం రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. కొద్ది రోజులుగా ఎరువుల దుకాణాల వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. ఏ దుకాణం వద్దకు వెళ్లినా రైతులకు నో స్టాక్ బోర్డులే దర్శనమిస్తున్నాయి. అధికారులు మాత్రం చూస్తూ ఉంటున్నారే తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. వ్యాపారులు, అధికారులు చేష్టలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కరువు కాలంలోనూ ప్రపంచానికి కడుపు నింపుతున్న అన్నదాతకు నిలువెల్లా కష్టాలు, నష్టాలైనా వ్యవసాయం చేస్తున్న రైతులకు అధికారుల నిర్లక్ష్యం తోడై రారాజు తరాలకు వలస రైతు ఉండేవాడని రైతులకు చూపించవలసిన దుస్థితి ఏర్పడుతోంది. ఎరువుల దుకాణాల యజమానులు అమ్మకు, అధికారులు తెప్పించలేని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటున్నామన్న హామీలను నీటిపై బుడగల్లాగా మారాయి. ఈ సీజన్లో మండల వ్యాప్తంగా వందలాది ఎకరాల్లో వరి, టమోటా, మిరప, తదితర పంట సాగవుతున్నాయి. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు విత్తనాలు, ఎరువులు పంపిణీ చేసేందుకు శ్రీకారం చుట్టారు. మండలంలో సాగు విస్తీర్ణం బట్టి ఎరువులను అందించాల్సి ఉంది. ఈ సీజన్లో వర్షాలు బాగా పడటంతో భూగర్భజలాలు పెరిగి వరినాట్లు ఊపందుకున్నాయి. వరి పంటకు అవసరమైన మేర యూరియాను వినియోగించాల్సి ఉంది. వ్యవసాయ అధికారుల లెక్కల ప్రకారం రెండు విడతలకు ఎకరాకు 50 కిలోల కాంప్లెక్స్ ఎరువులు, వంద కిలోల యూరియా వాడాలి. వ్యాపారులు మూకుమ్మడిగా యూరియా అమ్మకాలను ఆపివేయడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

యూరియా తెప్పించడంలో విఫలం

రైతులకు అవసరమైన ఎరువులను తెప్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. మండలంలో 15 ఎరువుల దుకాణాలు, 14 రైతు భరోసా కేంద్రాలు ఉన్నాయి. ప్రయివేటు వ్యాపారులు తమకు నచ్చిన ధరకు అమ్ముకునేస్తే యూరియా తెప్పిస్తామని లేకుంటే లేదని సిండికేట్‌గా మారారు. ఏ ఒక్క ఆర్‌బికెల్లోనూ ఎరువులు అందుబాటులో లేవు. యూరియా కావాల్సిన రైతులు పక్క మండలాలకు వెళ్లి కొనుగోలు చేసుకుంటున్నారు.

యూరియా కొరత లేకుండా చూస్తాం

మండలంలోని యూరియా కొరత లేకుండా చూస్తాం. ఆర్‌బికెల్లో యూరియా తెప్పించేందుకు డబ్బులు కడుతాం. వారం రోజుల్లో ఆర్‌బికెల్లో యూరియా కొనుగోళ్లు ప్రారంభిస్తాం. రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తాం.

- రత్నమ్మ, ఎఒ, గుర్రంకొండ.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు : కలెక్టర్

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, జెసి, అధికారులు

ప్రజాశక్తి - రాయచోటి

సంక్షేమ ఫలాలను అర్హులైన లబ్ధిదారులకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ గిరీష అన్నారు. మంగళవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుంచి అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా సంక్షేమ పథకాలు అందని లబ్ధిదారులకు నగదు పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుంచి కలెక్టర్ గిరీష, జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, విఎస్‌డబ్ల్యు ఎస్ఎఒ మోహన్‌రాజు, డిఆర్‌డిఎ సత్యనారాయణ, జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ, సాధికారిత అధికారి జాకీర్ హుస్సేన్, జిల్లా అధికారులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవరత్నాలు బైఆన్యువల్ ప్రోగ్రామ్‌లో భాగంగా అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా మిగిలిపోయిన రాష్ట్రంలోని 2,79,065 మంది లబ్ధిదారులకు రూ.590.91 కోట్లను కంప్యూటర్ బటన్ నొక్కి వారి ఖాతాలకు నగదును జమ చేశారన్నారు. అన్నమయ్య జిల్లాలో నవరత్నాలు బైఆన్యువల్ ప్రోగ్రామ్‌లో భాగంగా 19,582 మంది లబ్ధిదారులకు రూ.15.72 కోట్లు జమ చేశామన్నారు. నిర్ణీత సమయంలోగా దరఖాస్తు చేసుకోకపోవడంవల్లో, బ్యాంకు ఖాతాలు సరిగ్గా లేకపోవడం వల్లో ఇలా ఏ కారణం చేతనైనా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందకపోతే అటువంటి వారందరి కోసం ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమం తీసుకొచ్చిందన్నారు. ప్రతి కుటుంబానికి నాలుగు నుంచి ఐదు పథకాల నుంచి లబ్ధి పొందుతున్నారు అన్నారు. జగనన్న అమ్మఒడి, వసతి దీవెన, విద్యాదీవెన, జగనన్న చేదోడు, ఇలా చాలా రకాల పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి రూ. 50 వేల నుంచి రూ. 5 లక్షల వరకు రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది మీ గడప వద్దకే వచ్చి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా పారదర్శకంగా అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ద్వారా ఆర్థిక లబ్ధిని నేరుగా తమ ఖాతాలకు రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి నగదు జమ చేశారని చెప్పారు.

విద్యారంగ సమస్యలపై పోరాటాలు : ఎస్ఎఫ్ఐ

రాయచోటి పట్టణ నూతన కమిటీ ఎన్నిక

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రమణ

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

విద్యా రంగ సమస్యలపై పోరాటం ఉధృతం చేస్తామని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రమణ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలో స్థానిక జూనియర్ కళాశాల ఆవరణంలో ఎస్ఎఫ్ఐ రాయచోటి పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ నిరంతరం పని చేస్తుందని, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులు పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. బైజూస్ సంస్థతో ప్రభుత్వ విద్యారంగంలో ఎలాంటి మార్పు రాదని పేర్కొన్నారు. కార్పొరేట్, ప్రయివేట్ విద్యా సంస్థల ఫీజులకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని రాయచోటిలో ఉధృతం చేస్తామన్నారు. నూతన విద్యా విధానానికి, ఎయిడెడ్ విద్యా సంస్థలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, స్థానిక విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని వారు చెప్పారు. **నూతన కమిటీ ఎన్నిక** 13 మందితో రాయచోటి పట్టణ నూతన పట్టణ కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నిరంజన్ కుమార్, పట్టణ కార్యదర్శిగా గణేష్‌బాబు, పట్టణ ఉపాధ్యక్షులుగా మధుసూదన్, తులసినాథ్, పట్టణ సహాయ కార్యదర్శులుగా నాగసునీల్, దుర్గ ప్రసాద్, శివకుమార్, ఫక్రుద్దీన్ ఎన్నిక య్యారు. కమిటీ సభ్యులుగా రాజు, శ్రీనాథ్, రాము, ప్రసాద్, శివశంకర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం : 'చింతల'

ప్రజాశక్తి-వాల్మీకిపురం

ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలతో వారి జీవన ప్రమాణం మెరుగవడంతో సుఖ సంతోషాలతో జీవిస్తున్నారని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని తిరుపతి రోడ్డు, చాకలిబండ, తిరుచుట్టివీధి, హసన్‌ఖాన్‌వీధి, బజారువీధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల వివరాలు తెలియజేస్తూ సమస్యలపై ప్రజలను ఎమ్మెల్యే చింతల ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతల మాట్లాడుతూ ప్రజల సుఖసంతోషాలే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారన్నారు. రాష్ట్ర చరిత్రలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయడం అద్భుతమైన నిర్ణయమన్నారు. ప్రతి సంక్షేమ పథకం పారదర్శకంగా లబ్ధిదారులకు అందుతోందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను సీఎం జగన్మోహన్ రెడ్డి మూడున్నరేళ్ల కాలంలో తొంబై ఎనిమిదిశాతానికిపైగా నెరవేర్చారన్నారు. అర్హతే ప్రామాణికంగా, పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలను సీఎం జగన్ అందిస్తున్నారన్నారు. ఆదర్శంగా, పారదర్శకంగా రాష్ట్రంలో పాలన కొనసాగుతోందన్నారు. పేదలు, మహిళలు, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వలంటీర్ల ద్వారా అధికారుల దృష్టికి తీసుకొస్తే సమస్యను పరిశీలించి పరిష్కరిస్తారని తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఫిరోజ్ ఖాన్, ఎంపిడిఒ షబ్బీర్ అహ్మద్, ఇఒ ఉదయ్ కుమార్, సర్పంచ్ గంగులమ్మ, నాయకులు చింతల ఆనంద రెడ్డి, చింతల శివానంద రెడ్డి, నీళ్లభాస్కర్, కేశవ రెడ్డి, అబ్దుల్ కలీమ్, రఘు, రాజేష్, సైపుల్లా, చికెన్‌మస్తాన్, సురేష్ రెడ్డి, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

సౌత్‌జోన్ వాలీబాల్ పోటీలకు సరిత ఎంపిక

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ వాలీబాల్ టోర్నమెంట్‌కు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఎ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని కె.సరిత ఎంపికైనట్లు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ మేజర్ సి.విజయ్ భాస్కర్ తెలిపారు. ఈ టోర్నమెంట్ కేరళ రాష్ట్రంలోని కొట్టాయం మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఈ నెల 27 నుండి 29వ తేదీ వరకు జరగనున్నట్లు పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్‌కు ఎంపికైన విద్యార్థినికి ప్రిన్సిపల్ డాక్టర్ పురుషోత్తమ్, అధ్యాపక సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

పింఛన్లు తొలగించొద్దంటూ కమిషనర్‌కు వినతి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

నిబంధనలు పేరిట అర్హులైన చేనేత కార్మికులకు చేనేత పింఛన్లు తొలగించడం చాలా బాధాకరమని బిసి సంక్షేమ సంఘం చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఓర్సు వీరభాస్కర్ అన్నారు. మంగళవారం మున్సిపల్ కమిషనర్ కె.ప్రమీలకి చేనేత కార్మికులతో కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ అసలే వర్షాల కారణంగా పనులు లేక చేనేత కార్మికుల జీవితాలు దుర్భరంగా మారాయన్నారు. నిబంధనల పేరిట ప్రతి నెలా వచ్చే చేనేత పెన్షన్లను తొలగించడం సమంజసం కాదన్నారు. ఇప్పటికే అప్పులు ఊబిలో కూరుకుపోయిన చేనేతలకు అండగా నిలవాల్సింది పోయి, వారిని మరింతగా కష్టాల్లోకి నెట్టడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా చేనేత కార్మికులకు పట్టా కలిగిన అందరికీ పింఛన్లు నేతన్నలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశాడు.నేతన్నలు మరణించిన అనంతరం రూ.20 లక్షలు ఎక్స్‌గ్రేసియా పథకం,సిల్కు రాయితీ పాస్ పుస్తకాలు ప్రారంభించాలని, రేషాలు, వార్పులు, జరీ అధిక ధరలు తగ్గించాలని, జిఎస్‌టి పూర్తిగా రద్దు చేయాలని, ఐసిఐసిఐ హెల్త్ స్కీం తదితర పథకాలను చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సత్యసాయి జిల్లా అధ్యక్షులు పాలినేని నరసింహులు, అన్నమయ్య జిల్లా చేనేత ఉపాధ్యక్షులు సాదినేని రమేష్ నాయుడు, చేనేత కార్మికులు అడపా బాలాజీ, ఇ.వెంకటేశ్.కె.జనార్ధన్, వై.మనోహర్, అక్బర్ బాషా, కె.రామచంద్ర, కె.చంద్ర, నాగిరెడ్డి, బాబురెడ్డి, శ్రీరాములు, రమేష్, కృష్ణ, శంకర పాల్గొన్నారు.



కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

కరపత్రాలతో యువతకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని రాయచోటి అర్బన్ ఎస్ఐ నరసింహారెడ్డి అన్నారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై ప్రత్యేకంగా తయారు చేసిన కరపత్రాలను ఆయన మంగళవారం జిల్లా కేంద్రంలోని పాఠశాలు, కళాశాలు, బహిరంగ ప్రదేశాల్లో ఉన్న విద్యార్థులకు, యువకులకు పంపిణీ చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల కల్గే అనర్థాలను వివరించారు. పట్టణ పరిధిలో ఎవరైనా మాదకద్రవ్యాలను విక్రయిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రామచంద్ర, 16వ వార్డు మహిళ సంరక్షణ కార్యదర్శి నాగమణి పాల్గొన్నారు. **రాజంపేట అర్బన్:** దురాలవాట్లు జీవితాన్ని అంధకారం చేస్తాయని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బి.పురుషోత్తం తెలియజేశారు. మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాల వినియోగం–దుష్ప్రభావాలు అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రాజంపేట పోలీసు శాఖకు చెందిన మహిళ పోలీసులు వి.ఎన్.దీప్తి, బి.విజయ కుమారి, ఎన్.రోజా, కె.ఎస్.ఆర్.పావని, అధ్యాపక సిబ్బంది వి.హరిశ్చంద్ర, బి.సుబ్బరాయుడు, బి.నాగరాజా పాల్గొన్నారు.

పారదర్శకంగా అమలు చేయండి

మదనపల్లె అర్బన్: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులం దరికీ చేయాలని 9వ వార్డు కౌన్సిలర్ పాల్ చంద్రశేఖర్ ఆదేశించారు. మంగళవారం బర్మా వీధి వార్డు సచివాలయం అడ్మిన్ అశ్వనీ కుమార్, శ్రీవెంకటేశ్వర సచివాలయం అడ్మిన్ రమణలతో కలిసి ఆయన సంక్షేమ పథకాల అమలపై రామారావు పురపాలక పాఠశాలలో వార్డు సచివా లయం సిబ్బంది, వాలంటీర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ పేదప్రజల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని కొనియాడారు. వాటిని సకాలంలో ప్రజలకు అందజేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. వార్డు పరిధిలోని అర్హులందరికీ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు చేయాలన్నారు.

మెడికల్ మాఫియాను అరికట్టాలి : డివైఎఫ్ఐ

బద్వేలు : పట్టణంలో మెడికల్ మాఫియాను అరికట్టడంలో డ్రగ్స్ కంట్రోల్ అధికారులు విఫలమయ్యారని, కేవలం నామ మాత్రపు పర్యవేక్షణకే పరిమితమయ్యారని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని విమర్శించారు. మంగళవారం ఉదయం డివైఎఫ్ఐ పట్టణ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో విచ్చలవిడిగా మెడికల్ షాపులున్నాయని, వీటిల్లో విచ్చలవిడిగా నకిలీ కంపెనీలు మందులు అమ్మకాలు చేస్తున్నారని పేర్కొన్నారు. అవసరం ఉన్నా, లేకున్నా తమ షాపుకు వచ్చే రోగిని భయపెట్టి యాంటీబయోటిక్ పేరుతో వందల రూపాయలు విలువచేసే మందులు అంటగట్టి రోగి జేబులు ఖాళీ చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జనరిక్ మందులను సైతం వందలాది రూపాయలకు విక్రయిస్తూ అక్రమార్జన చేస్తున్నారని వాపోయారు.



మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

'ఆక్వా హబ్‌ల ఏర్పాటుకు చర్యలు'

ప్రజాశక్తి - రాయచోటి

జిల్లాలో ఆక్వా హబ్‌లు, ఫిష్ వెండింగ్, రిటైల్ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ గిరీష పిఎస్ ఆదేశించారు. మంగళవారం తన ఛాంబర్‌లో జిల్లాలో ఆక్వా హబ్, ఫిష్ ఆంధ్ర మినీ ఏర్పాటు, 'డొమెస్టిక్ మార్కెటింగ్ నిర్వహణ' పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఎల్లప్పుడూ మేలు చేస్తూ వారి ఆరోగ్యం కోసం అధిక పోషక విలువలు గల చేపలు అందుబాటులోకి తేవాలని పేర్కొన్నారు. మెరుగైన ఆరోగ్యాన్ని ప్రజలకు అందించాలని 'ఫిష్ ఆంధ్ర' స్టాల్స్ ప్రతి మున్సిపాలిటీ, మండలాల్లో ఏర్పాటు చేస్తుందన్నారు. 'ఫిష్ ఆంధ్ర' ద్వారా 'ఫిట్ ఆంధ్ర'కు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారన్నారు. మత్స్య ఉత్పత్తుల వినియోగాన్ని పెంచి ప్రజలకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించడమే లక్ష్యంగా ఆక్వా హబ్‌లు జిల్లాలో ఏర్పాటు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. స్వయం ఉపాధిని కోరుకుంటున్న వారి కోసం ప్రత్యేక రాయితీలతో పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్న విషయాన్ని అధికారులు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు. బిసి (జనరల్) కేటగిరీకి 40 శాతం, ఎస్సీ, ఎస్టీ, మహిళా కేటగిరీలకు 60 శాతం రాయితీలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ ఫిష్ ఆంధ్ర మినీ అవుట్‌లెట్లను తీసుకువచ్చిందన్నారు. రాయచోటి, రాజంపేట, మదనపల్లి మున్సిపాల్టీల్లో 'ఆక్వా హబ్' లు నిర్మించుటకు లబ్దిదారుల ఎంపిక చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా మత్స్యశాఖ అధికారి సుస్మిత మాట్లాడుతూ పథకంలో బిసిలకు 40 శాతం, ఎస్సి, ఎస్‌టి మహిళలకు 60 శాతం సబ్సిడీ ఉంటుందని చెప్పారు. ప్రతి లబ్దిదారులూ మత్స్య శాఖ అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. సమీక్షలో జెసి తమీమ్ అన్సారియా, ఇరిగేషన్ అధికారి కృష్ణమూర్తి, డిఆర్‌డిఎ పీడీ సత్యనారాయణ, ఆర్‌టిసి, మున్సిపాల్టీ అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో మాక్ డ్రిల్ నిర్వహిస్తున్న డాక్టర్ ఫైరోజాబేగం

ప్రభుత్వాస్పత్రిలో ఐసోలేషన్ వార్డు ఏర్పాటు

ప్రజాశక్తి-వాల్మీకిపురం

కరోనా కేసులు పెరుగుతున్న దృష్ట్యా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తుగా కోవిడ్‌ను ఎదుర్కొనేందుకు రంగం సిద్ధం చేశారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో మంగళవారం కోవిడ్ మాక్ డ్రిల్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఫైరోజా బేగం మాట్లాడుతూ బ్రెజిల్, ఇతర దేశాల్లో ప్రబులుతున్న కోవిడ్ కేసులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టిందన్నారు. కోవిడ్ బాధితుల కోసం ఆసుపత్రిలో పది పడకల ఐసోలేషన్ వార్డును ఏర్పాటు చేశామన్నారు. ఆక్సీజన్ బెడ్లు, ల్యాబ్, ర్యాపిడ్ కిట్లతో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, పాజిటివ్ వచ్చిన వారికి వెంటనే వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ప్రజలు తరచూ చేతులను శుభ్రం చేసుకుంటూ, మాస్కులు ధరించాలని ఆమె సూచించారు. కోవిడ్ మొదటి దశలో జరిగిన నష్టాలను దృష్టిలో ఉంచుకొని మసులుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్లు సోని, సనా ఆయేషా, శ్రీలక్ష్మి, హర్షిత రెడ్డి, గురుస్వామి, సిబ్బంది సుధాకర్, భాస్కర పాల్గొన్నారు. **పీలేరు:** నాలుగో దశ కరోనా ఉధృతి విషయంలో ఆందోళన వద్దని, ప్రతి ఒక్కరూ నియంత్రణ విషయంలో అవగాహన పెంచుకోవడమే దానికి మందని తలుపుల పిహెచ్‌సి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ రమేష్ రెడ్డి తెలిపారు. మంగళవారం తలుపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 'కరోనా ఉధృతి–అవగాహనతో అడ్డుకట్ట' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ప్రజలు ఎవరూ ఆందోళన చెంద వద్దని, పరిస్థితికి తగ్గట్టు అవగాహన అందరికి ముఖ్యమన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రమేష్‌రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, పర్యవేక్షకులు కుసుమ, కృష్ణయ్య పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి

ప్రజాశక్తి - రాయచోటి

సెంట్రల్ మీడియం పనులను పెండింగ్ లేకుండా త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ గిరీష పిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ విసీ హాల్లో ఇరిగేషన్, పబ్లిక్ హెల్త్, హౌసింగ్, స్టెప్, పర్యాటక, ఫారెస్ట్, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలో భాగంగా గాలివీడు, రామాపురం, ఝరికోన, కలిబండ వాటికి సంబంధించి భూ సేకరణ పెండింగ్ లేకుండా త్వరగా పూర్తి చేయాలని రాయచోటి ఆర్‌డిఒను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ భూములుంటే వెంటనే అప్పజెప్పాలన్నారు. ఇంకా సర్వే స్టేజీలో ఏమేమి ఉన్నాయో కలెక్టర్ సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఫిబ్రవరి లేదా మార్చిలోగా భూసేకరణ పూర్తిచేసి అప్పగించాలన్నారు. ఇరిగేషన్ రిలేటెడ్ సంబంధించి బిల్స్ పెండింగ్ ఏమన్నా ఉన్నాయా, ఉంటే ఆ వివరాలు తెలియజేయాలని తెలిపారు. పబ్లిక్ హెల్త్ అడిషనల్ సాంక్షన్ ఉంటే వెంటనే ప్రపోజల్ పెట్టాలన్నారు. ఎంఐజి లేఅవుట్‌కు మెయిన్ రోడ్డు నుంచి అప్రోచ్ రోడ్డు అదనంగా మంజూరు చేయాలని పబ్లిక్ హెల్త్ అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. రాయచోటి అర్బన్ పరిధిలోని నారాయణరెడ్డిపల్లి లేఅవుట్ జగనన్న కాలనీకి హైవే నుంచి నేరుగా రోడ్డు ఏర్పాటుకు అడ్మినిస్ట్రేషన్ మంజూరు కోసం గృహ నిర్మాణ శాఖ ఎమ్‌డికి ప్రతిపాదనలు పెట్టాలని కలెక్టర్ హౌసింగ్ పీడీను ఆదేశించారు. శిల్పారామం ఏర్పాటులో భాగంగా కాంపౌండ్ వాల్, జంగల్ క్లియరెన్స్, తదితర వాటి కోసం పరిపాలన అనుమతి తీసుకోవాలని పర్యాటకశాఖ అధికారికి కలెక్టర్ ఆదేశించారు. వెలిగల్లు రిజర్వాయర్‌లో బోటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖ అధికారులతో సమస్యలతోపాటు ఏవైనా ప్రపోజల్ పెట్టాల్సి ఉంటే వాటిని వెంటనే పెట్టాలని కలెక్టర్ సూచించారు. సమీక్షలో జెసి తమీమ్ అన్సారీయా, రాయచోటి ఆర్‌డిఒ రంగస్వామి, ఇరిగేషన్ చీఫ్ ఇంజినీర్ శ్రావణ్ కుమార్ రెడ్డి, ఇరిగేషన్ కడప సర్కిల్ ఎస్ఇ కె.శ్రీనివాసులు, జిల్లా ఇరిగేషన్ అధికారి కృష్ణమూర్తి, జిల్లా విద్యుత్ శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, హౌసింగ్ పీడీ శివయ్య, జిల్లా పర్యాటక అధికారి నాగభూషణం, ఆర్ అండ్ బి డిఈ సురేష్ నాయక్, పబ్లిక్ హెల్త్, హౌసింగ్, స్టెప్, పర్యాటక, ఫారెస్ట్, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం : కలెక్టర్

ప్రజాశక్తి - రాయచోటి

జిల్లాలో నూతన పరిశ్రమలు స్థాపించేందుకు అధికారులు ఔత్సాహికులను ప్రోత్సహించాలని కలెక్టర్ గిరీష పిఎస్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో 9వ జిల్లా పరిశ్రమల ఎక్స్ పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల స్థాపనతోనే జిల్లా అభివృద్ధి చెందుతుందని, జిల్లాలో నూతన పరిశ్రమలు స్థాపించేందుకు పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు .రైల్వే కోడూరు ప్రాంతంలో దాదాపు 6వేల హెకార్లలో అరటిపంట సాగు చేశారని చెప్పారు. ఇక్కడ అరటి పంట ఉత్పత్తులకు సంబంధించి పరిశ్రమలు స్థాపించాలని అధికారులకు తెలిపారు. నూతన పరిశ్రమలు స్థాపించేందుకు అనుమతులకు సంబంధించి ఇప్పటి వరకు1417 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఇందులో 1363 ధరఖాస్తులకు అనుమతులు మంజూరు చేశామని చెప్పారు. గడువులోపల పరిష్కరించాల్సిన అర్జీలు ఏడు ఉన్నాయని వీటిని వెంటనే క్లియర్ చేయాలన్నారు. ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసీ - 2020 -23 వైఎస్ఆర్ జగనన్న బడుగు వికాసం కింద 12 యూనిట్లకు (వాహనాలు) పెట్టుబడి రాయితీకి సంబంధించి రూ. 1,48,73,212 మంజూరు చేశామని చెప్పారు. విద్యుత్ రాయితీ కింద 4 పరిశ్రమలకు రూ. 9,70,593, పరిశ్రమలకు వడ్డీ రాయితీ కింద రూ. 4,65,726 మంజూరు చేయడమైనదన్నారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద జిల్లాలో ఇప్పటివరకు 65 యూనిట్లకుగాను రూ.4.61 కోట్ల బ్యాంకు రుణాలు మంజూరు చేశామని చెప్పారు. బ్యాంకులలో పెండింగ్ లో ఉన్న 313 దరఖాస్తులను వివిధ బ్యాంకుల ద్వారా రుణ మంజూరు చేయాలని లీడ్ బ్యాంకు మేనేజర్‌ను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎంఎస్ఎంఇ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ కింద కొత్తగా ఏర్పాటు చేయబోతున్న రెండు క్లస్టర్ల అభివృద్ధిని సమీక్షించారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద రుణ విడుదలకు ఇడిపి ట్రైనింగ్ సర్టిఫికెట్లు తప్పనిసరి కావడం వల్ల దానికి సంబంధించిన ఒక శిక్షణ కేంద్రానికి ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టాలని అధికారులకు తెలిపారు. జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నాగరాజ మాట్లాడుతూ. ఎపిఐఐసి ఇండస్ట్రియల్ పార్క్ పీలేరులో పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి వచ్చిన 3 దరఖాస్తులను ఆమోదించామని చెప్పారు. జిల్లాలో ఇప్పటి వరకు నెలకు ఒకటి చొప్పున 9 ఇండస్ట్రీస్ అండ్ ఎక్స్‌పోర్టు ప్రమోషన్ కమిటీ సమావేశాలు నిర్వహించామని తెలిపారు. ప్రతినెలా సమావేశం క్రమం తప్పకుండా నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జె.నాగరాజ, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ శ్రీనివాసమూర్తి, డిఆర్‌డిఎ పీడీ సత్యనారాయణ, డిఐఎ కన్వీనర్ రాజశేఖర్, లక్కిరెడ్డిపల్లె ఉద్యానవన శాఖ అధికారి నాగమణి పాల్గొన్నారు.

హౌసింగ్ గోడౌన్‌ను పరిశీలిస్తున్న డిఇఇ రామస్వామిరెడ్డి

అందుబాటులో గృహ నిర్మాణ సామగ్రి

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

మండలపరిధిలో జరుగుతున్న పక్కా గృహ లబ్ధిదారులకు గృహ నిర్మాణ సామగ్రి అందుబాటులో ఉన్నాయని మదనపల్లి గృహ నిర్మాణ శాఖ డిఇఇ రామస్వామిరెడ్డి అన్నారు. మంగళవారం నిమ్మనపల్లి లోని హౌసింగ్ గోడౌన్లను స్థానిక హౌసింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోనీ హౌసింగ్ గోడౌన్‌లో ఉన్న వస్తువుల స్టాక్‌ను పరిశీలించినట్లు తెలిపారు. మండలంలో జరుగుతున్న పక్కా గృహ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయటానికి ప్రత్యేక చర్యలు తీసు కోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు గృహ నిర్మాణానికి కావ లసిన కిటికీలు, ముఖద్వారాలు, విద్యుత్‌సామాగ్రి, సిమెంటు, కమ్మి, 200లీటర్ల నీటి ట్యాంకు తదితర వస్తువులను అందిస్తోందని అన్నారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గృహ నిర్మాణాలను వేగంగా పూర్తి చేయా లని తెలిపారు. హౌసింగ్ ఎఇ అమర్నాథ్, వర్క్ ఇన్స్పెక్టర్ అనూష పాల్గొన్నారు.

రీజనల్ కో-ఆర్డినేటర్‌గా మన్నెం రామ్మోహన్

ప్రజాశక్తి-నందలూరు

మన్నెం రామ్మోహన్

లయన్స్ ఇంటర్నేషనల్ రీజనల్ కో-ఆర్డినేటర్‌గా మన్నెం రామ్మోహన్ ఎంపికైనట్లు సౌమ్యనాథ లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ కుర్రామణి యాదవ్, ట్రెజరర్ శ్యామనబోయిన గురుప్రసాద్‌లు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ వాకర్స్ ఇంటర్నేషనల్ క్లబ్ డిప్యూటీ గవర్నర్‌గా సేవలందిస్తూ, లయన్స్ ఇంటర్నేషనల్ క్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు 2022-23 సంవత్సరానికి గాను లయన్స్ ఇంటర్నేషనల్ రీజనల్ కోఆర్డినేటర్‌గా ఎన్నికయ్యారని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలకు ప్రేరణగా నిలవాలని కోరారు.

పంటల సాగుపై శిక్షణ : ఎఒ

ప్రజాశక్తి-కలికిరి

ప్రతిరైతు ఇ-పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి మమతారెడ్డి తెలిపారు. మండలంలోని మేడకుర్తి గ్రామ రైతు భరోసా కేంద్రంలో జిల్లా వనరుల కేంద్రం నుండి సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.వి.శ్రీకాంత్ రైతులకు వివిధ రకాల పంటలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణలో భాగంగా నానో యూరియా వాడటం వలన రైతులకు తక్కువ ఖర్చుతో యూరియాని సులభంగా పంటకు అందజేయవచ్చునని, 500 మిల్లి లీటర్ల నానో యూరియాని ఒక ఎకరా పంటకు వాడవచ్చునని పేర్కొన్నారు. ఈ నానో యూరియాని నీటిలో కలిపి పిచికారి చేసుకోవడం వల్ల దిగుబడిలో 100 కేజీలు అధికంగా పొందవచ్చునని రైతులకు సూచించారు. మామిడి, వేరుశనగ, టమోటో పంటల్లో ఆశించే చీడ పీడలు వాటి నివారణ చర్యలు గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిని మాట్లాడుతూ రబీలో సాగు చేసిన ప్రతి పంటను పంటనమోదు చేసుకోవాల్సిందిగా రైతులకు తెలిపారు. కార్యక్రమంలో రైతు భరోసా కేంద్ర సిబ్బంది బి.ఇంద్రజ, రైతులు పాల్గొన్నారు.

నష్టపరిహారంపై నేడు గ్రామసభలు

ప్రజాశక్తి-కురబలకోట

ముంబయి-చెన్నై జాతీయ రహదారి విస్తరణలో భాగంగా భూములు, ఇళ్ళు కోల్పోతున్న బాధితులకు నష్టపరిహారం నిర్ధారణకు మదనపల్లె ఆర్‌డిఒ మురళి అధ్యక్షతన గ్రామసభలు జరగనున్నాయని తహశీల్దార్ భీమేశ్వర్‌రావు తెలిపారు. బుధవారం కురబలకోట, మదనపల్లె మండలాల్లో భూములు కోల్పోతున్న బాధితులు నుంచి ఆర్‌డిఒ దరఖాస్తులు, డాక్యుమెంట్లు స్వీకరిస్తారని అన్నారు. భూ యజమానులు భూములకు, ఇళ్ళకు సంబంధించిన ఇసి, అమ్మకం, పార్టిషన్ వివరాలు, పట్టాదారు పాసుపుస్తకం, ఆమోదిత లేఅవుట్ ప్లాన్లు, ఆధార్ కార్డు, బ్యాంకు పాసు బుక్కులు తదితర పూర్తి డాక్యుమెంట్లు సమర్పించాలని సూచించారు. భూములతో ఉన్న హక్కులను ఆర్‌డిఒ సమక్షంలో ప్రకటించాలని ఈనెల 10న కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారి నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందేనని చెప్పారు. భూముల డాక్యుమెంట్లు పరిశీలించిన అనంతరం ఆర్‌డిఒ నష్టపరిహారాన్ని నిర్ధారించి నివేదికలను కలెక్టర్‌కు అందజేస్తారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన తుది నోటిఫికేషన్ లో ములకలచెరువు నుంచి మదనపల్లె వరకు 91.05 ఎకరాలు సేకరిస్తున్నట్లు వివరించారు. ఇందులో భూములు, ఇళ్లు, బోరు బావులు, చెట్లు ఉన్నాయి. ములకలచెరువు నుంచి మదనపల్లె వరకు ఉన్న 43 కిలోమీటర్ల జాతీయ రహదారి విస్తరణకు కేంద్రం రూ.480.10 కోట్లు విడుదల చేసిందని పేర్కొన్నారు. ములకలచెరువు, బి.కొత్తకోట, కురబలకోట, మదనపల్లె మండలాల్లో వెళ్లే రహదారి విస్తరణకు ఈనెల17న శ్రీసత్యసాయి, అన్నమయ్యజిల్లా సరిహద్దులోని ములకలచెరువు వద్ద పనులను ప్రారంభించారని తెలిపారు.

మెడికల్ కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

తంబళ్లపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కేంద్రా లకు మెడికల్ కిట్లు పంపిణీ చేశారు. మంగళవారం ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఒ నాగవేణి, సూపర్వైజర్ శ్వేత మెడికల్ కిట్లను అంగన్వాడీ కార్యకర్తలకు అందజేశారు. పిల్లలకు జ్వరం, ఏవైనా గాయాలైన, గజ్జి, తామర, చర్మ వ్యాధులు, దగ్గుజలుబు, నీళ్లవిరోచనాలు, జబ్బులకు మందులతో పాటు శాని టైజర్, రోలర్ బ్యాండేజ్ వంటి 11 రకాల ఫస్ట్ ఎయిడ్ మందుల కిట్టును అంగన్వాడీ కార్యకర్తలకు అందజేశారు. వాటిని సద్విని యోగం చేసుకోవాలని సూచించారు.

సజ్జల రామకృష్ణారెడ్డికి స్వాగతం పలుకుతున్న ఆలయ అర్చకులు

సౌమ్యనాథుని సన్నిధిలో 'సజ్జల'

ప్రజాశక్తి-నందలూరు

నందలూరులోని శ్రీ సౌమ్యనాథ స్వామిని మంగళవారం ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పాలకమండలి మాజీ అధ్యక్షులు అరిగెల సౌమిత్రి చంద్ర నాథ్ ఆధ్వర్యంలో ఆలయ మర్యాదలతో ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో వారికి స్వాగతం పలికారు. అనంతరం సజ్జల రామకృష్ణారెడ్డి దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం పూలమాల, శాలువాతో సత్కరించారు. పలువురు వైసిపి నాయకులు ఆయనను కలిశారు. కార్యక్రమంలో రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గొబ్బిళ్ళ శ్రీనాథ్, నందలూరు ఉపసర్పంచ్ ఇబ్బు, వైసిపి నాయకులు గడికోట వెంకటసుబ్బారెడ్డి, అరిగె మణి, అరిగె హరిబాబు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రకటన

మా కక్షి దారుడు అయినా పుత్తా లక్ష్మారెడ్డి కుమారుడు పుత్తా వెంకట్రా మి రెడ్డి గారి ఒరిజినల్ దస్తావేజులు రాయచోటి పట్టణము నుండి వీరబల్లెకు ద్విచక్ర వాహనంలో వెళుతుండగా మార్గ మధ్యలో పోయినవి . దస్తావేజుల వివరములు Doc.no. 570/ 1999 పోయిన దస్తావేజులు ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రస్ కు చేర్చవలెనని మనవి. చేర్చిన వారికి తగిన పారితోషకం ఇవ్వబడును .

ఇట్లు
వి.సి.రెడ్డిరెడ్డప్ప రెడ్డి ఎం.ఎ., బి.ఎల్.,
న్యాయవాది,రాయచోటి
అన్నమయ్య జిల్లా, సెల్ : 9494689108.

'విద్యార్థుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

విద్యార్థుల అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జున రెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే మేడా, జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ల ఆధ్వర్యంలో పట్టణంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలోని ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు బోయినపల్లి లోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో విద్యార్థుల అభ్యున్నతి కోసం పరితపిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. విద్య ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యమని భావించి ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ విద్యను అందిస్తున్నారని అన్నారు. రూ.630 కోట్లు ఖర్చుపెట్టి రాష్ట్రంలోని పేద విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేసిన సిఎం జగన్‌కు విద్యార్థుల తల్లిదండ్రులు అండగా నిలబడాలని కోరారు. అనంతరం జడ్పీ చైర్మన్ ఆకేపాటి మాట్లాడుతూ నాడు నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చిన ఘనత సిఎం జగన్‌దేనని అన్నారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్రసంయుక్త కార్యదర్శి ఆకేపాటి శ్రీనివాసులురెడ్డి , జడ్పిటిసి దాసరిపెంచలయ్య, మాజీ మార్కెట్‌యార్డ్ చైర్మన్ చొప్పాఎల్లారెడ్డి, శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ అధినేత కొండూరు శరత్ కుమార్‌రాజు, ఎంజిపురం ఎంపిటిసి మధుబాబు, బోయినపల్లి సర్పంచ్ రాజా, విశ్వనాథరాజు, మలిశెట్టి శ్రీరాములు, శివయ్య, వైసిపి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు. **పుల్లంపేట :** మండలంలోని కొత్తపేట పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పాల్గొని విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కొల్లం గంగి రెడ్డి, జెడ్పిటిసి రామనాథం, తహశీల్దార్ నరసింహ కుమార్, ఎంపిడిఒ ప్రకాశం, ఎంఇఒ రంగనాథయ్య, అనంతపల్లి స్కూల్‌కమిటీ చైర్మన్ పసుపులేటి వెంకటరమణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కొత్తపేట సర్పంచ్ మణికంఠ, పుల్లంపేట సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులురెడ్డి, కుమార్ రెడ్డి, నలిని కుమార్ రెడ్డి, సయ్యద్ ముస్తాక్, మూరి శంకర్‌రెడ్డి, వరదరాజుల రెడ్డి పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** బి.కొత్తకోట, పిటిఎం మండలాల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేసే కార్యక్రమం బి.కొత్తకోట జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి పాల్గొని విద్యార్థులకు ట్యాబ్‌లను అందించారు. కార్యక్రమంలో జడ్పిటిసి రామచంద్ర యాదవ్, డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి క్రిష్ణప్ప, ఎంఇఒ రెడ్డి శేఖర్, పద్మశాలి రాష్ట్ర డైరెక్టర్ సురేంద్ర, ఎంపిడిఒ శంకరయ్య, ఎంపిటిసి రామసుబ్బారెడ్డి, నియోజవర్గం సేవాదళ్ అధ్యక్షుడు సల్మాన్, ఎస్.ఎస్ ఫయాజ్, సి.ఆర్.చిన్నికృష్ణ, జివి రామకృష్ణ, సంకుసబ్జీ, రాపూవారి పల్లి సర్పంచ్ రామకృష్ణ, పవన్, నక్క మహేష్, మధు కర్‌రెడ్డి, పాగొండ షఫీ, ఉపాధ్యాయులు,ఎంపిపి, జడ్పిటిసి, ఎంపిటిసిలు పాల్గొన్నారు. **రామాపురం:** మండలంలోని చిట్లూరు పంచాయతీ ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు వైసిపి మైనార్టీ నాయకుడు రసూల్ ఖాన్ చేతులమీదుగా ట్యాబ్‌లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆస్మా, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. **లక్కిరెడ్డిపల్లి :** లక్కిరెడ్డిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8 వ తరగతి విద్యార్థులుకు ట్యాబ్‌ల పంపిణీ లోముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు ట్యాబ్‌లను అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, ఎంపిపి సమరసింహా రెడ్డి, ఎంఇఒ చక్రె నాయక్, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, వైఎస్ఆర్‌టిఎఫ్ నేత శివశంకర్ రెడ్డి, శ్రీధర్ పాల్గొన్నారు. **పెద్దమండ్యం:** మండలంలోని కలిచెర్ల హైస్కూల్లో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. పెద్దమండ్యం హైస్కూల్లో ,కమిటీ చైర్మన్ టి.ఈశ్వరమ్మ, ఎల్లంవారిపల్లి కస్తూరి , గురుకుల విద్యాలయ, వెలిగళ్లు మోడల్‌స్కూల్, హైస్కూల్‌లో ఎంపిపి పూర్ణచంద్రిక రమేష్, జడ్పిటిసి పీరమ్మ దొరస్వామి, ఎంఇఒ మనోహర్ విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలోమోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రామంజుల నాయిక్, ప్రధానోపాధ్యాయులు గాజుల రామకృష్ణ, భాగ్యమ్మ, సోమశేఖర్ రెడ్డి, రెడ్డి శేఖర్‌రెడ్డి, సర్పంచులు విశ్వనాథ్, విజయకుమారి, మాజీ సర్పంచ్ విజయకుమార్, కమిటీచెర్మన్‌లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న మేడా, ఆకేపాటి

భూములు కోల్పోతున్న వారితో మాట్లాడుతున్న ఆర్‌డిఒ

భూ నిర్వాసితులందరికీ నష్టపరిహారం :ఆర్‌డిఒ

ప్రజాశక్తి-ములకలచెరువు

జాతీయ రహదారి విస్తరణలో భాగంగా భూమి, జాగా, ఇళ్ల కోల్పోయే ప్రతి ఒక్కరికి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని మదనపల్లె ఆర్‌డిఒ మురళి అన్నారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మండలంలోని కదిరినాథునికోట, పెద్దపాళ్యం, వేపూరికోట, బురకాయలకోట, ములకలచెరువు గ్రామాల్లో రహదారి విస్తరణలో భూములు, జాగా, ఇండ్లు కోల్పోయే వారి నుంచి డాక్యుమెంట్లు స్వీకరించారు. అనంతరం ఆయా గ్రామాల ప్రజల నుంచి వచ్చిన దఖాస్తులు తీసుకున్నారు. ములకలచెరువు నుంచి మదనపల్లె వరకు 91.05 ఏకరాలు సేకరిస్తున్నట్లు వివరించారు. ములకలచెరువు మండలంలో 44.43 ఎకరాలు సేకరించినట్లు తెలిపారు. వీరిలో ప్రతి ఒక్కరికి వారి పూర్తి వివరాలు సేకరించి ప్రతి ఒక్కరికి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఎకరాకు రూ.7లక్షల నుంచి రూ.11లక్షల వరకు నష్టపరిహారం చెల్లిస్తారని ఆర్‌డిఒ తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసులు, జడ్పిటిసి మోహన్ రెడ్డి, సర్పంచి రహ్మబ్బీ పాల్గొన్నారు.

డయాగ్నోస్టిక్ సేవలు హర్షణీయం

ప్రజాశక్తి-వీరబల్లి

సామాజిక సేవా కార్యక్రమాలల్లో కడప లివిన్ డయా గ్నోస్టిక్ సేవలు హర్షనీయమని డాక్టర్ వినయ్‌బాబు, డాక్టర్ పవన్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి లివిన్ ఎండి గాలివీటి వివేకానందరెడ్డి దాతృత్వంతో నాణ్యమైన రక్త పరీక్షలు కోసం సెంట్రీ ఫ్యూజ్ మెషిన్ అందచేసారని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజాసేవలో ఉంటూ ఇలాంటి కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉందన్నారు. వైద్య పరీక్షలు నిమిత్తము పేదప్రజలు పట్టణ ప్రాంతాలు వెళ్లకుండా ఈ మెషిన్‌తో అన్నిరకాల రక్త పరీక్షలు చేసుకోవచ్చని తెలిపారు.లివిన్ ఎండి వివేకానందరెడ్డి మాట్లాడుతూ తమ ల్యాబ్ ద్వారా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉచితంగా ఎన్నో సేవాకార్యక్రమాలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో విఆర్‌డిఎస్ సురేంద్రారెడ్డి, ల్యాబ్‌టెక్నీషియన్ కల్పన, ఎస్‌సిసెల్ సొరువు రాము, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఫైబర్ సిలిండర్లను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-సుండుపల్లి

గ్యాస్ వినియోగదారులు ఫైబర్ సిలిండర్లను సద్వినియోగం చేసుకోవాలని అన్నపూర్ణ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుడు వెంకటరమణ నాయుడు తెలిపారు. సుండుపల్లె లోని అన్నపూర్ణ గ్యాస్ ఏజెన్సీ వారు ఇండియన్ గ్యాస్ కంపెనీ ఆధ్వర్యంలో కొత్తగా మార్కెట్లోకి వచ్చిన ఫైబర్ సిలిండర్‌ను మొదటి వినియోగదారుడు పి.అల్ఫియాకు అందజేశారు. ఫైబర్ సిలిండర్ తక్కువ బరువుతో ఎండకు వానకు తట్టుకునే సామర్థ్యం కలిగి ఉందన్నారు. 10 కేజీల సిలిండర్ కొత్త కనెక్షన్ 3500 రూపాయలు ఐదు కేజీల సిలిండర్ 2400 రూపాయలు ధరగా నిర్ణయించారు. సిలిండర్ కావలసినవారు. సుండుపల్లె లోని అన్నపూర్ణ గ్యాస్ ఏజెన్సీ వారిని సంప్రదించాలని అన్నారు.పాత వినియోగదారులు కూడా ఫైబర్ సిలిండర్‌ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

విద్యార్థులు నైతిక విలువలు అలవర్చుకోవాలి

ప్రజాశక్తి-రామాపురం

పిల్లలు విద్యార్థి దశ నుండే నైతిక విలువలతో కూడిన భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని ఎంఇఒ రామకృష్ణుడు అన్నారు. స్థానిక ఆదర్శపాఠశాలలో మంగళవారం మానవతా స్వచ్ఛంద సంస్థ రాయ చోటి శాఖ అధ్యక్షుడు శివశంకర్ రెడ్డి, చైర్మన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నైతికవిలువలు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఇఒ రామకృష్ణుడు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థి దశ తెల్ల కాగితం లాంటిదని దాన్నే సక్రమమైన మార్గంలో తీర్చిదిద్దుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. మానవతా సేవా సంస్థ లాంటి సంస్థలు వ్యాసరచన పోటీల్లో నిర్వహించి విద్యార్థుల సృజనాత్మక శక్తిని వెలికి తీయడం సంతోషదాయకం అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్యామలాదేవి , మానవతా సెక్రెటరీ సుదర్శన్ రెడ్డి, జిల్లాకమిటీ సభ్యులు రామ చంద్రారెడ్డి, మాజీఅధ్యక్షులు బివి.రమణ, జిల్లాకన్వీనర్ వెంకటరామిరెడ్డి, ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొణరెడ్డి, గోవర్ధన్, విశ్వనాథ్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్వాడీ మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని అంగన్వాడీ టీచర్ల సర్వసభ్య సమావేశం మంగళవారం రైల్వే కోడూరు ప్రాజెక్టు మేనేజర్ రాజేశ్వరి ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడిఒ సభా భవనంలో నిర్వహించడం జరిగింది. ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ వ్యవస్థకు ప్రీ స్కూల్ ఒక గుండె లాంటిదని తెలియజేశారు. అంగన్వాడి టీచర్లు ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు ప్రీ స్కూల్ నిర్వహణ చేపట్టాలని, అలా చేసిన ఫోటోలను సంబంధిత అధికారుల తల్లిదండ్రుల గ్రూపులలో పెట్టాలని తెలియజేశారు. పిల్లలకు గర్భవతులకు మంచి పౌష్టికాహారం అందించాలన్నారు. మెనూ ప్రకారం పిల్లలకు భోజనం వండి పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ మణెమ్మ మండల సిఐటియు అధ్యక్షురాలు వనజకుమారి, శ్రీలక్ష్మి మండల అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపి పాలన అవినీతిమయం : బత్యాల

ప్రజాశక్తి-సుండుపల్లి

రాష్ట్రంలో వైసిపి పాలన అవినీతి, అసమర్థతో కొనసాగుతోందని నియోజకవర్గ టిడిపి ఇంచార్జి బత్యాల చెంగల్‌రాయుడు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని చిన్నగొల్లపల్లి గ్రామంలో ఇదేంఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి కర పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడున్నరేళ్ల వైసిపి పాలనలో పెరిగిన నిత్యావసర ధరలు, బస్సు చార్జీలు, విద్యుత్ చార్జీలతో ప్రజలు విసిగి పోయారని అన్నారు. సమర్థవంతమైన పాలన కోసం వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో, మాజీ సర్పంచ్ గురిగింజకుంట వెంకటరమణా నాయుడు, మండల క్లస్టర్ ఇంచార్జ్ తాతినేని శివకుమార్ నాయుడు, వాణిజ్య విభాగము దామోదర్ నాయుడు, ఎస్‌టి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆనంద నాయక్, ఎస్‌టి సెల్ రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షుడు జయరాం నాయక్, జిల్లా జాతీయసంక్షేమ సంఘము జిల్లా అధ్యక్షుడు పుల్లగూర రామాంజులు, రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షుడు గుర్రం సుబ్బయ్య నాయుడు, కోటికె సుబ్బరామప్ప నాయుడు, గురిగింజకుంట శ్రీనివాసులు నాయుడు, రఘురామ్, చిన్నగొల్లపల్లి సుధాకర్, రెడ్డిచర్ల రమణయ్య, సిద్దేశ్వర, అశోక్ నాయుడు, మెరుగు సుదర్శన్ నాయుడు, కోటికె చలపతినాయుడు, కోటికెరాజబాబు, వినోద్, రమణయ్య, దేవేంద్ర, హనుమంతు, రామప్ప నాయుడు, కుర్రపోతుల శివరాము, మాధవరం శబరీష్, మాజీసర్పంచ్ జిలానిభాష రెడ్డి మల్లప్ప నాయుడు, ఎల్లప్ప సిద్దేశ్వర, శివ శంకర గొల్లపల్లి బాలయ్య, శంకర పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో అవినీతి లేకుండా చూడాలి : డ్వామా పీడీ

ప్రజాశక్తి-గాలివీడు

ఉపాధి పనులలో అవినీతి లేకుండా పనులను ప్రారంభించి ముగించాలని జిల్లా డ్వామా పీడీ మద్దిలేటి పేర్కొన్నారు. మంగళవారం ఎంపిడిఒ కార్యాలయ ఆవర్ణంలో 16,17వ సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 24 కోట్ల ఇరవై ఒక్క లక్షల 75 వేల రూపాయలు మండలంలో రెండు సంవత్సరాల గాను నిధులు ఖర్చు అయ్యిందని అన్నారు. పిఆర్ కింద57 కోట్ల 87 లక్షలు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఆర్‌డబ్ల్యుఎస్ కింద నాలుగు లక్షల 17 వేల రూపాయలు ఖర్చయినట్లు అని పేర్కొన్నారు. రూ. 24 కోట్లు కూలీలు ఖర్చు, ఐదు కోట్ల8 లక్షలు మెటీరియల్ ఖర్చులు జరిగినట్లు పేర్కొన్నారు. రెండు లక్షల 63వేలు రికవరీ జరిగినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిపి జిల్లా సుదర్శన్ రెడ్డి, ఎంపిడిఒ శేఖర్ నాయక్, క్లస్టర్ పీడీ రవికుమార్ ఎపిఒ సంపత్ కుమార్, టిఎలు, ఎఫ్‌ఎలు ఎస్ఆర్ ఫుల్ డిఆర్‌పిలు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

108 అంబులెన్సులో సుఖప్రసవం

ప్రజాశక్తి-బి.కొత్తకోట

108 వాహనంలో జన్మించిన మగబిడ్డను చూపుతున్న సిబ్బంది

108 అంబులెన్సులో మండలానికి చెందిన ఓ మహిళ పండంటి మగబిడ్డకు జన్మ నిచ్చింది. వివరాల్లోకి వెళితే మండలంలోని గట్టుకు చెందిన ఎ.గుణశేఖర్ భార్య రాజేశ్వరికి పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108కు సమాచారం అందించారు. ఆమెను కాన్పు కోసం మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మదనపల్లి పట్టణం, నీరు గుట్టువారిపల్లి వద్దకు చేరుకోగానే నొప్పులు అధికం కావడంతో ఇఎంటి శైలజ,ఆశ లక్ష్మీదేవి, పైలట్ రాజులు జాగ్రత్తలు తీసుకోవడంతో రాజేశ్వరి పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. ఈ సందర్భంగా ఇఎంటి శైలజ మాట్లాడుతూ తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని ఆమెకు ఇది మూడో కాన్పని పేర్కొన్నారు.

విఎల్ఎస్ఐ డిజైన్‌పై అవగాహన అవసరం

ప్రజాశక్తి-కురబలకోట

విద్యార్థులు విఎల్ఎస్ఐ డిజైన్ సర్వీసెస్ ప్రాముఖ్యతను పెంపొందించుకోవాలని కళాశాల పూర్వవిద్యార్థి ప్రొఫెసర్ డాక్టర్ ఆర్.అశోక్‌కుమార్‌రెడ్డి, విద్యార్థులకు పిలుపునిచ్చారు. మంగళవారం అంగళ్ళులోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఇసిఇ విద్యార్థులకు ఎంట్రప్రేనియోర్షిప్ అపెర్చునిటీస్ ఇన్ విఎల్ఎస్ఐ డిజైన్ సర్వీసెస్ పై గెస్ట్ లెక్చర్‌ను నిర్వహించినారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల పూర్వ విద్యార్థి, బ్రాడ్‌సెమికండక్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు డాక్టర్ ఆర్. అశోక్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. వెరీ లార్జ్ స్కేల్ ఇంటిగ్రేషన్ అనేది వేల కొద్దీ ట్రాన్సిస్టర్‌లను ఒకే చిప్‌లో కలపడం ద్వారా ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్ ని సృష్టించే ప్రక్రియ అని అన్నారు. విద్యార్థులు వీటిపై అవగహన పెంచు కొని పరిశ్రమల ఏర్పాటుకు కావల్సిన అంశాలను దృష్టిలో ఉంచుకొని, తోటి వారికి ఉద్యోగవకాశాలు కల్పించేలా ఎదగాలని అన్నారు. కార్యక్రమం లో కళాశాల అలుమ్ని రిలేషన్స్ ఆఫీసర్ డాక్టర్ రమేష్ రెడ్డి, విభాగాధిపతి డాక్టర్ రాజ శేఖరన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కోవిడ్ పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

కోవిడ్ పరీక్షలు తప్పనిసరి

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు స్థానిక ఆసుపత్రిలో కరోనా పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని లక్కిరెడ్డిపల్లి కమ్యూనిటీ ఆసుపత్రి సూపర్నిండెంట్ నీలోఫర్ బేగం పేర్కొన్నారు. మంగళవారం కోవిడ్ పరీక్షలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించి కొంతమందికి కోవిడ్ పరీక్షలు చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాజిక దూరం పాటించాలని, మాస్కులు తప్పనిసరిగా ధరించాలని సూచించారు. చేతులను తరచూ శుభ్రంచేసుకోవాలన్నారు. విదేశాల నుంచి వచ్చిన వారిద్వారా కరోనా విజృంభిస్తోందని అన్నారు. కలెక్టర్, వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు ప్రతిరోజు కోవిడ్ పరీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించండి

ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి

ప్రజాశక్తి - బి కొత్తకోట

ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం నియోజకవర్గంలోని పెద్దతిప్ప సముద్రం మండల పరిధిలోని పిటిఎం, అంకిరెడ్డిపల్లె గ్రామ సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు సకాలంలో అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తుందని, పథకాలు అందని వారు గ్రామ సచివాలయంలో సంప్రదించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదల సంక్షే మానికి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అనేక పథకాలను తీసుకొచ్చి వారి జీవితాల్లో వెలుగులు నింపారని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి మహ మ్మద్‌ఖాన్, జెడ్పిటిసి శివన్న, ఎంపిడిఒ గిరిధర్‌రెడ్డి, వైసిపి నియో జవర్గం కన్వీనర్ అనిత చక్రవర్తి, పద్మశాలి రాష్ట్ర డైరెక్టర్ సురేంద్ర, వైసిపి జిల్లా ప్రచారకార్యదర్శి అయూబ్‌బాషా, ఉప సర్పంచ్ మధుకర్ రెడ్డి, సర్పంచ్ మంజు నాథ్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, మాజీసర్పంచ్ గౌతమ్ రెడ్డి, మడుమూరు సర్పంచ్ నాగరత్న భాస్కర్ నాయుడు, ఎంపిటిసి సయ్యద్, ఎస్ఎస్ ఫయాజ్, సంకుసబ్జీ, వైసిపి నాయ కులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఎన్‌టి.పల్లిలో వైద్య శిబిరం

ప్రజాశక్తి-నందలూరు

మండలంలోని నల్లతిమ్మాయ పల్లి సచివాలయం పరిధిలోని కొత్తతిమ్మరాజుపల్లిలో విషజ్వరాలు ప్రబలడంతో మండల వైద్యశాఖ అప్రమత్తమై మంగళవారం వైద్యశిబిరం ఏర్పాటు చేసినట్లు సిహెచ్‌ఒ వెంకటనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ డెంగి మాసోత్సవాల నేపథ్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి జ్వర సర్వే, ఇంటింటి లార్వా సర్వే సచివాలయ వైద్య సిబ్బంది ద్వారా చేపట్టి నట్లు తెలిపారు. శిబిరంలో జ్వర లక్షణాలు ఉన్నవారికి రక్త పూతల సేకరణ, రక్త పరీక్షలు, మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. వైద్య సిబ్బందితో నిల్వ ఉన్న నీటిలో, లార్వా ఉన్న చోట, క్రిమి సంహారక మందుల పిచికారీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శోభన్‌బాబు, ఎంఎల్‌హెచ్‌పి లక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ లక్షుమయ్య, ఎన్ఎంలు నాగ భూషణమ్మ, పద్మావతి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దేరు ప్రాజెక్టు కాలువల పరిశీలన

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మండలంలోని పెద్దేరు ప్రాజెక్టు తాగునీటి కాలువలను మంగళవారం ఇరిగేషన్ శాఖ ఎడి సతీష్ , ఎంపిడిఒ ఆనంద్ కుమార్, ఎపిఒ మాధవి మంగళవారం పరిశీలించారు. స్థానిక ప్రజలు తాగునీటి కాలువ లను శుభ్రం చేయడం, పూడిక తీత పనులను ఉపాధి హామీ ద్వారా కల్పిం చాలని స్పందన కార్యక్రమంలో వినతి పత్రం అందజేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు ఆ కాలువలను పరిశీలించారు. కూలీలకు పనులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

క్రైం కార్నర్

బాలిక అదృశ్యం

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

మండల పరిధిలో ఓ బాలిక అదృశ్యమైన సంఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఫాతిమా తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు శోభారాణి కుమార్తె శశిరేఖ వెంగంవారిపల్లి పంచాయతీ కొత్త కొండసానివారిపల్లిలో నివాసమున్న తన అమ్మమ్మ బత్తుల అక్కులమ్మ వద్ద చిన్నతనం నుండి ఉంటుందని అన్నారు. ఈ క్రమంలో ఈనెల 23వ తేదీ రాత్రి ఇంటిలో పడుకొని ఉన్న శశిరేఖ రాత్రి 10.30 గంటల సమయం నుంచి ఇంటి వద్ద కనిపించడం లేదన్నారు. బాలిక కోసం రెండు రోజులగా ఊరిలో, బంధువుల ఇళ్ల వద్ద కుటుంబ సభ్యులతో కలిసి ఎంత వెతికినా కనపడలేదన్నారు. స్థానికంగా విచారించుకోగా నిమ్మనపల్లి పంచాయతీ గూడుపల్లెకు చెందిన వెంకటరమణ కుమారుడు గెరివి వెంకటేష్ తన మనవరాలి వెంట కొంతకాలంగా పడుతున్నాడని గుర్తించినట్లుగా బత్తుల అక్కులమ్మ తెలిపిందని అన్నారు. అనంతరం గెరివి వెంకటేశ పై అను మానం వ్యక్తం చేస్తూ అదృశ్య బాలిక అమ్మమ్మ బత్తుల అక్కులమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

యువతి ఆత్మహత్యాయత్నానికి కారకులపై కేసు నమోదు

ప్రజాశక్తి- కలకడ

యువతి ఆత్మహత్యాయత్నానికి కారకులైన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎఎస్ఐ బాలకృష్ణుడు తెలిపారు. మండలంలోని బాటవారిపల్లి పంచాయతీ బిసి కాలనీకి చెందిన కావేటి భాస్కర్, భార్య భూలక్ష్మి తన మొదటి కుమార్తె నందినిని ఆమె భర్త చందు నాయుడు, అత్తమామలు రెడ్డెమ్మ, పొత్తూరి కుమార్‌నాయుడు మాసినకంగా, శారీరకంగా హింసించారని తెలిపారని అన్నారు. అధికకట్నం తీసుకురమ్మని వేదించేవారని, తక్కువ కులం అని దూషించేవారని, తమ కూతురు ప్రాణాపాయ స్థితిలో హాస్పిటల్ నందు చికిత్స పొందు తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారని చెప్పారు. నందిని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు దొడ్డిపల్లి పంచాయతీ కోనేని వారిపల్లికి చెందిన నందిని భర్త, అత్తమామలపై కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి-కురబలకోట


రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అల్లా ఉద్దీన్

అంగళ్లు సమీపంలో మిట్స్ కళాశాల దగ్గర రోడ్డు ప్రమా దంలో యువకుడు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుందని ముదివేడు పోలీ సులు తెలిపారు. పోలీసుల వివ రాల మేరకు బి.కొత్తకోట మండ లం బిళ్ళురువారిపల్లెకు చెందిన బాబా సాహెబ్ కుమారుడు అల్లా ఉద్దీన్ (38) మదనపల్లె లోని ఓ ప్రయి వేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. మంగళవారం ఉదయం ఉద్యో గరీత్యా మదనపల్లెకు బయలుదేరాడు. మార్గ మాధ్యలో అంగళ్లు సమీపంలో ముందుగా వెళ్తున్న ఆర్‌టిసి బస్సును తొలగించబోయి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడని తెలి పారు. మృతదేహాన్ని మదనపల్లె ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.